Vist us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool




శుక్రవారం FRIDAY || 27.02.2026 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 176 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah

## రాజేష్ కుటుంబానికి న్యాయం లేకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమం

- డీఎస్పీ, సీఐ, ఎస్ఐలను డిస్మిస్ చేయాలి
- పార్టీ పక్షాన ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తాం..
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్యసేన) :** లాకప్ డెత్ ఘటనలో మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరగకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమానికి శ్రీకారం చుడతామని కేటీఆర్ హెచ్చరించారు. కోదాడ పట్టణంలో ఇటీవల లాకప్ డెత్ లో మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, గాదారి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లతో కలిసి రాజేష్ తల్లి లలితమ్మను ఆయన పరామర్శించి మాట్లాడారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజేష్ మృతికి కారకులైన పోలీసు అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించిన కేటీఆర్, దుర్మార్గానికి పాల్పడిన డీఎస్పీ, సీఐ, ఎస్ఐలను విధుల నుండి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్పీపై చర్యలు తీసుకోకుండా సివిల్ సప్లై శాఖలో పదోన్నతి కల్పించడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు.

## త్వరలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ

### సీఎం రేవంత్‌కు విద్యా కమిషన్ నివేదిక




**హైదరాబాద్, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీ కోసం ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికి అందజేసింది. ఇవాళ సచివాలయంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావిధానంపైన 'ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ' పేరుతో ఉన్న నివేదికను సీఎంకు అందజేశారు. కాగా, జాతీయ విద్యా విధానం తరహాలోనే తెలంగాణలోనూ త్వరలోనే ప్రత్యేక విద్యా విధానం తీసుకురాబోతున్నామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. విద్యా విధానం కోసం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించామని, త్వరలోనే ఆ పాలసీని అమలులోకి తీసుకొస్తామని చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో సెప్టెంబరు 2024లో ప్రత్యేక తెలంగాణ విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆకునూరి మురళి చైర్మన్?గా ఏర్పాటైన ఈ కమిషన్ పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు నాణ్యత మెరుగుదల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల అభివృద్ధి వంటి అంశాలపై నివేదికలు సమర్పిస్తూ విద్యా సంస్కరణలకు కృషి చేస్తోంది. కమిషన్ నివేదిక అందిన నేపథ్యంలో త్వరలోనే తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకించే అవకాశం ఉంది. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి నూతన విద్యాపాలసీ రాష్ట్రంలో అమలులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ట్రంప్ బెదిరింపులతోనే అమెరికాతో డీల్

### కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** ట్రంప్ బెదిరింపులతోనే అమెరికాతో ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందం చేసుకున్నారని కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కేరళంలోని కన్నూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. "అమెరికన్ రైతులు భారతదేశంలో సోయాబీన్, మొక్కజొన్న, పండ్లను అమ్మడానికి అనుమతి ఒచడం ఏ భారతీయ ప్రధానమంత్రి కూడా ఇలా అనుమతించరు. భారతదేశ పునాదిని బీజేపీ నాశనం చేయబోతోంది. 4 నెలలుగా భారతదేశం-అమెరికా వాణిజ్య ఒప్పందం నిలిచిపోయింది. భారత ప్రభుత్వం.. అమెరికన్ కంపెనీలకు భారత వ్యవసాయాన్ని తెరవడానికి ఇష్టపడలేదు. కానీ అధ్యక్షుడు ట్రంప్.. ప్రధానమంత్రి మోడీని బెదిరి ంచారు. దీంతో లొంగిపోయారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగంపై వారు నన్ను మాట్లాడనివ్వలేదు. అమిత్ షా లేచారు. ప్రధానమంత్రి మోడీ నన్ను మాట్లాడనివ్వలేదు. స్పీకర్ కూడా అదే చేశారు. భారత చరిత్రలో మొదటిసారిగా ప్రతిపక్ష నేతను రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడనివ్వలేదు. వారు నన్ను ఎందుకు ఆపారు? ఎందుకంటే భారత ప్రధాని మోడీ చిక్కుకున్న రెండు సమస్యల గురించి నేను మాట్లాడబో తున్నానని వారికి తెలుసు. ఎప్‌స్టీన్ ఫైల్స్, అమెరికాలో అదానీ కేసు గురించి." అని అన్నారు. "అదానీ సాధారణ కంపెనీ కాదు. అదానీ బీజేపీకి, భారత ప్రధానమంత్రికి ఆర్థిక మౌలిక సదుపాయాలు. మోడీకి ముప్పు చాలా స్పష్టంగా ఉంది." అని అన్నారు.

## భూదాన్ భూ బాధితులకు కేటీఆర్ భరోసా

**ఖమ్మం, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా భూదాన్ భూ బాధితుల ను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకైనా వెళ్లి ఫైట్ చేద్దామని పిలుపునిచ్చారు. బాధితులు వారికి జరిగిన అన్యాయాన్ని కేటీఆర్‌కు వివరించారు. వెలుగుమట్లలోని 147,148,149 సర్వే నంబర్లలో 60 ఎకరాల భూదాన్ భూమి ఉండాల్సి ఉండగా.. తాము గుడిసెలు నిర్మించుకున్నది కేవలం 30 ఎకరాల్లోనే అని అధికారులు చెప్తున్నారని, మరి మిగిలిన 30 ఎకరాలు ఏమయ్యాయో అడగాలని బాధితులు కేటీఆర్‌ను కోరారు. కాగా, దశాబ్దం క్రితం ఖమ్మం జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి పొట్టకూటి కోసం నగరానికి వచ్చి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకోవడమే మేము చేసిన పాపమైందా? భూదాన్ భూముల్లో నివాసముంటున్న పేదలపై పెద్దలకు ఎందుకింత కంటగింపు అని బాధితులు




గోడు వెళ్లబోసుకుంటున్నారు. దీనిపై ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చ నడుస్తున్నది.

## వివాదాస్పద బుక్‌పై సుప్రీంకోర్టు నిషేధం..

### ఎన్‌సీఈఆర్టీ డైరెక్టర్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** ఎన్‌సీఈఆర్టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం బుక్‌లో న్యా యవ్యవస్థపై వివాదాస్పద పాఠ్యాంశం ఉన్న కేసులో ఇవాళ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఆ బుక్‌ను బ్యాన్ చేస్తూ ఇవాళ సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. న్యాయవ్యవస్థలో అవినీతి అన్న అంశంతో ఉన్న ఆ బుక్‌కు చెందిన కాపీలను సీజ్ చేయాలని కూడా సుప్రీం ధర్మాసనం తన ఆదేశాల్లో పేర్కొన్నది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, విపుల్ ఎం పంచోలీతో కూడిన ధర్మాసనం ఈ కేసులో ఆదేశాలు ఇచ్చింది. చాలా లోతైన కుట్ర జరిగినట్లు కోర్టు చెప్పింది. ఎన్‌సీఈఆర్టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం పుస్తకాన్ని ప్రచురించిన బాధ్యతాయుత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోర్టు పేర్కొన్నది. ఈ అంశంలో చాలా లోతైన దర్యాప్తు చేపట్టాలని భావిస్తున్నామని, దీనికి కారణమైన వారిని గుర్తించాలని, వాళ్లు ఎవరో తాము తేల్చుతామని, నిశితంగా ఈ కేసును పరిశీలిస్తామని, ఈ కేసును మూసివేసే ప్రసక్తే లేదని సీజేఐ సూర్యకాంత్ అన్నారు. కోర్టు ధిక్కరణ కేసు కింద విద్యాశాఖతో పాటు ఎన్‌సీఈఆర్టీ డైరెక్టర్ డాక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లానికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుప్రీం తెలిపింది. న్యాయ వ్యవస్థపై వివాదాస్పద పాఠ్యాంశాన్ని రాసిన



వారిపై ఎందుకు చర్యలు తీసుకోవద్దో చెప్పాలని విద్యాశాఖను అడగనున్నట్లు కోర్టు పేర్కొన్నది. వివాదాస్పదమైన ఆ బుక్‌కు చెందిన హార్డ్ కాపీలు కానీ డిజిటల్ కాపీలను కానీ మార్కెట్ నుంచి తొలగించాలని కోర్టు తన ఆదేశాల్లో వెల్లడించింది. ఎన్‌సీఈఆర్టీ ప్రచురించిన క్షమాపణలను త్రిసభ్య ధర్మాసనం తిరస్కరించింది.

## రాష్ట్రంలో సమర్థవంతంగా పాలన సాగేందుకు 99 రోజుల యాక్షన్ ప్లాన్‌కు కేబినెట్ సబ్ కమిటీ



**హైదరాబాద్, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** రాష్ట్రంలో పాలన మరింత సమర్థంగా సాగేం దుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ శాఖల్లో అమలు చేయాల్సిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక (99 డేస్ యాక్షన్ ప్లాన్)రూపొందించి అమలు చేయడానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పా టు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అసెంబ్లీ సమా వేశాలు ముగిసిన వెంటనే ఈ యాక్షన్ ప్లాన్‌ను ఖరారు చేసి అమలు దిశగా అడుగులు వేయనుంది. ఈ సబ్ కమిటీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కమిటీ సభ్యులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈకమిటీకి ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి ఆర్థిక శాఖతో పాటు సంబంధిత శాఖల ప్రత్యేక ప్రధాన కార్యద ర్శులు, కార్యదర్శులు కమిటీ సమావేశాలకు హాజరవుతారు. రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడం, ప్రజలకు ఇచ్చిన హామీలను కాలపరి మితి లో అమలు చే యడం లక్ష్యంగా ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను అత్యంత ప్రాధాన్య తతో రూపొందించి, వేగంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. త్వరలోనే కమిటీ సమావేశమై అన్ని శాఖలతో సమీక్ష జరిపి వివరమైన కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయనుంది.

## చొరబాటుదారుల్ని దేశం నుంచి తొలగిస్తాం

### బీహార్ నుంచే ప్రారంభిస్తామన్న అమిత్ షా



**పాట్నా, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** చొరబాటుదారుల నుంచి విముక్తి అంటే కేవలం ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లను తొలగించడమే కాదని.. భారత నేల నుంచి ప్రతి ఒక్క చొరబాటుదారుడిని తొలగించే కార్యక్రమాన్ని అమలు చేయాలని కేంద్రం నిశ్చయించుకుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. బీహార్‌లోనే సీమాంచల్ ప్రాంతంలో అమిత్ షా పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. త్వరలో సీమాంచల్ నుంచే చొరబాటుదారులను ఏరివేస్తామని వెల్లడించారు. "ఈ రోజు భారత విప్లవకారుడు వీర్ సావర్కర్ వర్ధంతి. వీర్ సావర్కర్ స్వాతంత్ర్య పోరాటంలో అసమాన యోధుడు మాత్రమే కాదు. అపారమైన శక్తిని ప్రదర్శించిన నిర్భయ దేశభక్తుడు కూడా. తన సాహిత్యం ద్వారా దేశవ్యాప్తంగా దేశభక్తిని రగిలించారు. ప్రాథమిక సూత్రాలను ప్రతిబింబించే నాయకుడు... అంటరానితనాన్ని నిర్మూలించినా, భాషల శుద్ధి చేసినా,స్వచ్ఛమైన జాతీయవాద దృక్పథమైనా.. వీర్ సావర్కరే వీటన్నింటికీ అపారమైన కృషి చేశారు. తన మరణం వరకు అలాగే కొనసాగారు. ఈరోజుమొత్తం దేశం తరపున మన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్‌కు నా హృదయపూర్వక నివాళులు అర్పించాలనుకుంటున్నాను." అని అమిత్ షా పేర్కొన్నారు.

## నిజామాబాద్‌లో పసుపు రైతుల కన్నెర్ర

**నిజామాబాద్, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు రైతులు కన్నెర్ర చేశారు. గత కొన్ని రోజులుగా పసుపుకు మద్దతు ధర లేకపోవడం.. ఈనామ్ సర్వర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ పనిచేయకపోవడం తో అధికారులు లాట్ నంబర్ కేటా యిండం లేదు. దీంతో నిజామా బాద్ మార్కెట్‌లో పసుపు కొనుగోళ్లు నిలిచిపోయాయి. తమ పసుపు పంటను విక్రయించేందుకు వచ్చిన రైతులు మూడు రోజులుగా పసుపు రాసుల వద్ద పడిగాపులు కాస్తూనే ఉన్నారు. ఓ వైపు ప్రతికూల వాతావ రణం ఆందోళన కలిగిస్తుంటే మరో వైపు సర్వర్ సమస్యల పేరుతో కొనుగోళ్లు నిలిపివేచయం పట్లరైతులు ఇవాళ ఉదయ ఆందోళనకు దిగారు.



# సంస్కారవంతమైన విద్యకు పెద్దపీట వేస్తున్న శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలు...

**– విద్యాపీఠం దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి**

**రంగారెడ్డి, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** సంస్కారవంతమైన విద్యకు పెద్దపీట వేస్తూ చదువుకునే అవకాశం లేక, ఉన్న అనేక మంది విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యను అందజేస్తూ విద్యాదానానికి సరస్వతీ విద్యా మందిర్ లు పెద్దపీట వేస్తున్నాయని




విద్యాపీఠం దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట సర్కిల్ లోఉన్న సరస్వతీ విద్యా మందిర్ లో నూతన నిర్మాణం చేపట్టిన మొదటి రెండు అంతస్తులను ప్రారంభించడమే కాకుండా, పాఠశాల ఆవరణలో నిర్వహించిన 42వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుమారు 12 వేల మంది విద్యార్థులకు ఉచిత విద్య అందజేస్తూ ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం ఆశించకుండా టీచర్లకు వేతనాలు అందజేస్తూ, విద్యారంగంలో, ఉపాధ్యాయులుగా, వైద్యులు గా, లాయర్లుగా, ఇంజనీర్లుగా, ఇంకా వివిధ రంగాలలో ఉన్నత స్థానాలను అలంకరించే విధంగా విద్యా బోధన చేస్తున్న సరస్వతీ విద్యా మందిర్ యాజమాన్యం సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించడంలో ముందంజలో ఉందని అన్నారు. రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి, స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, సరస్వతీ విద్యా మందిర్ లోనే ప్రవర్తన వ్యక్తిత్వం భారతీయ సంస్కృతి పురుడు పోసుకుంటున్నాయని, అన్నారు. గత తరంలోని అమ్మమ్మలు తాతయ్యలు తమ పిల్లలకు భారత రామాయణ ఇతిహాసాలను కథలు కథలుగా చెప్పేవారని ఇప్పటి తాతయ్యలు అమ్మమ్మలు టీవీలకు అతుక్కపోవడంతో అలాంటి వారిలో ప్రవర్తన వ్యక్తిత్వం సంస్కృతి నేర్పే పాఠశాలలుగా సరస్వతీ మందిర్ లువిలసిల్లుతున్నాయని అన్నారు. సమాజం బాగుండాలంటే సరస్వతీ విద్యా మందిర్ లాంటి ప్రవర్తన వ్యక్తిత్వాన్ని నేర్పే ఇలాంటి పాఠశాలను ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమానికి ముందు, మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, సరస్వతీ విద్యా మందిర్ బడంగ్ పేట అధ్యక్షులు మదన్ మోహన్ భరత్ ను, సరస్వతి విద్యా మందిర్ భూదాత భీమిడి పెద్ద నరసింహారెడ్డిలను శాలువలతో ఘనంగా సన్మానించారు. రెండు భవనాలను ప్రారంభించిన అనంతరం, పాఠశాల ఆవరణలో నిర్మించిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాతా నరసింహారెడ్డి , తెలంగాణ ప్రాంత సంఘటన పతకమూరి శ్రీనివాసరావు తెలంగాణ ప్రాంత కార్యదర్శి ఏ విజయలక్ష్మి, భారతీయ జనతా పార్టీ బడంగ్ పేట అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి, భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రామిడి శూర కర్ణ రెడ్డి, బాలాపూర్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస గుప్తా, పెద్ద భావి సుదర్శన్ రెడ్డి శ్రీ సరస్వతి శిశు మందిర్ బడంగ్ పేట ప్రబంధ కాలనీ సమితి సభ్యులు పోషకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణాలకు తమ వంతు సహకారం అందజేసిన దాతలను ముఖ్య అతిథులు ఘన సన్మానం చేశారు.

**– కార్యక్రమానికి ముందు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

సభా కార్యక్రమానికి ముందు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి.

**– కొసమెరుపు**

మన తెలుగు సంస్కృతి సాంప్రదాయానికి పెద్దపీట వేస్తున్న సరస్వతీ విద్యా మందిర్ లాంటి పాఠశాలలలో ఆంగ్ల భాషలో కాకుండా తెలుగు భాషలో వ్యాఖ్యానం చేసి ఉంటే చాలా అద్భుతంగా ఉండేది అని కార్యక్రమానికి హాజరైన వారు అనడం వినిపించింది.

# నాగార్జునసాగర్ పర్యాటక ప్రాంతాన్ని మరింత అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ



**– రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

**నల్గొండ / నాగార్జునసాగర్, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** నాగార్జున సాగర్ ప్రాంతాన్ని రాష్ట్రంలో ప్రముఖ ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యచరణ చేపట్టిందని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో టూరిజం, ఆర్కియాలజీ, రెవెన్యూ ,అటవీ శాఖ అధికారులతో ఈ అంశం పై సమావేశం నిర్వహించారు. ప్రకృతి, ఆధ్యాత్మిక, వారసత్వ, జానపద సంపదల సమ్మేళనంగా ఉన్న నల్గొండ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో విస్తృత స్థాయిలో డేటా సేకరణ పారమైందన్నారు.బుద్ధవనం, పానగల్ ఛాయా సోమేశ్వర,పచ్చల సోమేశ్వర, దేవాలయాలు, దేవరకొండ కోట, ఫణిగిరి బౌద్ధ స్థలం, చాకలిగుట్ట ద్వీపం, నక్కలగండి ప్రాజెక్ట్, నందికొండ ద్వీపంలోని ఏలేశ్వర ఆలయం, పొగిళ్ల జలపాతాలు, గాజుబేడ గుహలు పర్యాటక కేంద్రాలుగా,

దేవాలయ ఆచారాలు, యాత్రికుల సంప్రదాయాలు, బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రి, బతుకమ్మ, బోనాలు వంటి పండుగల సందర్భంగా వచ్చే రద్దీపై వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. జాతరలు, వారాంతపు మార్కెట్లు, ఒగ్గుకథ, తోలుబొమ్మలాట వంటి జానపద కళారూపాలను పర్యాటకాభివృద్ధికి అనుసంధానం చేయనున్నామని తెలిపారు. సాంప్రదాయ తెలంగాణ వంటకాలు, ప్రసాద సౌకర్యాలు, హోటళ్లు, లాడ్జీలు, హోమ్‌స్టేలు వంటి వసతి వివరాలు కూడా నమోదు చేయనున్నట్లు తెలిపారు.

ప్రజా మరుగుదొడ్లు, తాగునీరు, పార్కింగ్, పాదచారుల మార్గాలు, ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలపై సమీక్ష జరిగింది. పర్యాటక రంగం ద్వారా స్థానిక ఉపాధి అవకాశాలు పెంపొందించడం, విక్రేతలకు అవకాశాలు కల్పించడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అటవీ సరిహద్దులు, ఎకో–టూరిజం సామర్థ్యం, కృష్ణా నదీ పరివాహక ప్రాంత రక్షణకు మార్గదర్శకాలు రూపొందించనున్నట్లు అధికారులు తెలిపారు.

నాగార్జున సాగర్‌ను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే సమగ్ర పర్యాటక కేంద్రముగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఈ సమావేశంలో రాఘవేంద్ర మాస్టర్ బుద్ధిష్ట్ సర్క్యూట్ టూరిజం కన్సలెంట్ ఓం ప్రకాష్ , ఏఎస్పీ రమేష్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి ,శ్రీదేవి ,రమణారెడ్డి, జిల్లా యువజన ,టూరిజం, క్రీడల అధికారి అక్బర్ అలీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష, నిర్లక్ష్యం విడనాడాలి




**–సమస్యలను వెంటనే పరిష్కరించాలి**
**–టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**
**–వికారాబాద్ జిల్లాలో ఫెడరేషన్ అడ్ హక్ కమిటీ ఏర్పాటు**

**వికారాబాద్, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న వివక్ష,నిర్లక్ష్యపు వైఖరిని విడనాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సిన పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్లపైకొచ్చి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడుస్తున్నా ఇప్పటివరకు జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉండిపోయిందని ధ్వజమెత్తారు. అక్రెడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా 252 జీవోను సమూలంగా సవరించి,అర్హులైన

జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల పట్ల గతంలో ఎన్నడూ లేని వివక్ష కొనసాగుతుందని, అక్రెడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను గందరగోళం చేసి జర్నలిస్టులను ఆందోళన వైపుకు నెట్టారని అన్నారు. ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేంగా పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటి కో–కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ మిద్దెల సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, వికారాబాద్ జిల్లా నాయకులు లాలయ్య,కృష్ణ,ఆంజనేయులు, నర్సింహులు, సత్యనారాయణ, రాజు,మాణిక్యం,అరుణ్, రామకృష్ణ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు టీడబ్ల్యూజేఎఫ్ వికారాబాద్ జిల్లా అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా కన్వీనర్ గా కే.లాలయ్య, కో–కన్వీనర్లుగా ఎం.కృష్ణ, వై.ఆంజనేయులు, బి.నర్సింలు, సత్యనారాయణ, రాజు తదితరులు కమిటీలో ఉన్నారు.




# డాక్టర్లు మానవత్వంతో పని చేయాలి

**- పేదలకు వైద్య సేవలు అందించాలి**
**- నల్గొండ మెడికల్ కళాశాలను రాష్ట్రంలోని ఉత్తమమైన కళాశాలగా తీర్చిదిద్దుతాం**
**- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**






**నల్గొండ, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** డాక్టర్లు తెల్ల కోటుకు పరిమితం కాకుండా, మానవతా దృక్పథంతో పేదలకు వైద్య సేవలందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో "అద్వితీ –2026" పేరున నిర్వహించిన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా వైద్య వృత్తి పవిత్రమైనదని అన్నారు . నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల అన్ని ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేయబడిందని, వైద్య కళాశాలలో చదివే విద్యార్థులు సబ్జెక్టులతో పాటు, మానవత్వాన్ని కూడా నేర్చుకోవాలని, తెల్ల కోటు బాధ్యతకు "సింబల్ "అని అన్నారు. కళాశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తీర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని , వైద్య కళాశాల విద్యార్థుల కోసం రెండు ఏసీ బస్సులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. నెలలోపు వీటిని మంజూరు చేస్తామన్నారు. ఇటీవలే ఏఐజి ఆసుపత్రి

డాక్టర్ నాగేశ్వరరెడ్డిని ప్రభుత్వ వైద్య కళాశాలకు తీసుకురావడం జరిగిందని, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో చదివిన పి జి విద్యార్థులను పరిశోధన నిమిత్తం తన ఆసుపత్రిలో ప్రతి సంవత్సరం 45 మంది చొప్పున తీసుకునేందుకు అంగీకరించారని, ఇందుకు సంబంధించిన ఎం ఓ యు ను త్వరలోనే కుదుర్చు కోనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్గొండ పట్టణంలో వైద్య విద్యనే కాకుండా, చదువుకోసం ప్రతి పేద విద్యార్థికి సహకారం అందిస్తామని, ఇందుకు తమను సంప్రదించాలని, విద్యాభివృద్ధిలో భాగంగా బొట్టు గూడా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను, అలాగే ప్రతిక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని , పట్టణంలోని మరికొన్ని పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దుతామని, 900 కోట్ల రూపాయలతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, రాబోయే రోజుల్లో నల్గొండను స్మార్ట్ సిటీగా, మోడల్ సిటీగా చేస్తామని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాబోయే డాక్టర్లు గ్రామాలలో పేద ప్రజలకు సేవలు అందించాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ వత్తి పవిత్రమైందని, రోగులను చిరునవ్వుతో పలకరించి వారికి వైద్యం చేయాలని సూచించారు. డిప్యూటీ మేయర్ అమీర్ అశ్రఫ్ అలీ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,డాక్టర్లు ఆయా వైద్య విభాగాల అధిపతులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మేయర్లు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

# నల్గొండలో రోడ్ల పనుల పురోగతి పై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష



**– నిర్ణీత గడువులోగా అన్ని రోడ్లు పూర్తి కావాలని ఆదేశించిన మంత్రి**

**నల్గొండ, ఫిబ్రవరి 26 ( సూర్య సేన) :** నల్గొండ జిల్లాలో జరుగుతున్న రహదారులు మరియు వంతెనల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

గురువారం మంత్రి క్యాంపు కార్యాలయం "ఇందిరాభవన్" లో ఆర్‌డబీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధారం, అప్పాజిపేట, బ్రాహ్మణవెల్లంల రహదారి పనుల పురోగతిని పరిశీలించి, రెండు నెలల్లోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. సోమనవాగుపై నిర్మాణంలో ఉన్న పగిడిమర్రి వంతెన పనులను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. కనగల్ జంక్షన్ నుంచి కనగల్ గ్రామం వరకు నాలుగు లేన్ల రహదారి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. కనగల్––తిమ్మన్నగూడెం రహదారి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మామిడాల, గోదోరిగూడెం, ఎల్లమ్మగూడెం గ్రామాల రహదారి పనులపై కూడా సమీక్ష జరిపి, మామిడాలలో సీసీ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని స్పష్టంగా పేర్కొన్నారు. నార్కెట్‌పల్లి––మండ్ర రహదారి పనులను వెంటనే ప్రారంభించాలంటూ సంబంధిత కాంట్రాక్టర్‌కు కఠిన ఆదేశాలు జారీ చేశారు. వైటీపీఎస్ రహదారి పనుల పురోగతిని నల్గొండ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో కలిసి మంత్రి సమీక్షించారు. జిల్లాలో రహదారి అనుసంధానం మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యమని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. నిర్ణయించిన గడువుల్లో పనులు పూర్తికాకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఆర్డీవో అశోక్ రెడ్డి,ఆర్‌డబీ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం






**నల్గొండ, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** సమాజానికి రాబోయే తరాలను తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కేంద్ర సాంస్కృతిక శాఖ, పి ఎం. శ్రీ పాఠశాలల జాయింట్ సెక్రెటరీ, నోడల్ అధికారి కమలేష్ కుమార్ మిశ్రా అన్నారు. జిల్లాలో పీఎం శ్రీ పాఠశాలల అధ్యయనం నిమిత్తం రెండు రోజుల నల్గొండ జిల్లా పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చిన జాయింట్ సెక్రటరీ కమలేష్ కుమార్ మిశ్రాకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పి ఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపల్స్ తో నిర్వహించిన సమీక్ష సందర్భంగా కమలేష్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ సమాజంలో గురువులకు ఉన్నంత గౌరవ, మర్యాదలు మరెవరికి లేవని, అయితే అదే సమయంలో భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందని అన్నారు. అందువల్ల టీచర్లందరూ రాబోయే తరాలను తీర్చిదిద్దడం పైనే ఆలోచన చేయాలని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో పిఎం శ్రీ పాఠశాలల ద్వారా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అభ్యసనను సరైన పద్ధతిలో విద్యార్థులకు చేరవేయడం, ఎల్లప్పుడు విద్యార్థులు అప్ డేట్ గా ఉండేలా చూడడం, అవకాశాలను అందిపుచ్చుకుని 21వ శతాబ్దానికి తగ్గట్టుగా వారిని తీర్చిదిద్దడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు ప్రభుత్వం తరపున అవసరమైన మౌలిక సదుపాయాలు, నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పి ఎం శ్రీ పాఠశాలలకు ఇస్తున్న కంప్యూటర్లు,టింకరింగ్ ల్యాబ్స్ వంటి అన్ని సదుపాయాలను విద్యార్థులు ప్రత్యక్షంగా వినియోగించుకునేలా చూడాలని, ముందుగా పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు అందరూ కంప్యూటర్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ,కంప్యూటర్లో కనీస సామర్థ్యాలు తెలిసి ఉండాలి అన్నారు. యోగ హ్యాండీక్రాఫ్ట్స్ తదితర వాటిపై దృష్టి సారించాలని, ప్రముఖ వ్యక్తుల చరిత్రలను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో చైతన్యం నింపాలని, విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పిఎం శ్రీ పాఠశాలల కింద మంజూరైన నిధులతో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబులు, వాననీటి నిలువ కట్టడాలు, సైన్స్ ల్యాబులు,టాయిలెట్ బ్లాక్ ల వంటివి చేపడుతున్నామని,జిల్లాకు మొత్తం 98 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 20 పూర్తి చేయడం జరిగిందని, తక్కినవి కూడా త్వరలోనే పూర్తి చేస్తామని,పి ఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, టీచర్లు విద్యార్థులకు మెరుగైన గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అంతకుముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ఉన్న 43 పిఎం శ్రీ పాఠశాలల్లో చేపట్టిన కార్యక్రమాలు, ఫలితాలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా యంత్రాంగం జాయింట్ సెక్రెటరీ కి తెలియజేసింది రాష్ట్ర విద్యాశాఖ ప్రతినిధి ఉషారాణి, డీఈఓ బిక్షపతి, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు,పి ఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపల్స్ ఈ సమావేశానికి హాజరయ్యారు.



# దివ్యాంగులకు సమాన అవకాశాలు ఇచ్చినప్పుడే సమాజ వికాసం...

**- తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి( టి ఆర్ వి ఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మున్నా**



**రంగారెడ్డి, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజంలో వికాసం వికసిస్తుందని, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి( టి ఆర్ వి ఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మున్నా అన్నారు.
గురువారం ఆయన మా ప్రతినిధితో మాట్లాడుతూ, మన సమాజంలో దివ్యాంగ వ్యక్తులు జీవితం ఇంకా నిరంతర పోరాటంగానే కొనసాగుతుందని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ కార్యాలయాల నుండి న్యాయస్థానాల వరకు వికలాంగులు అడుగుపెట్టిన ప్రతి చోట అతనిని తక్కువ చూపుతో చూడడం అనుమానంతో వ్యవహరించడం ఒక వ్యవస్థాగత వివక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుడిని మాటలతో దూషించడం శారీరక లోపాన్ని ఎగతాళి చేయడం అవమానించడం మానవత్వానికి విరుద్ధమే కాకుండా చట్టపరమైన శిక్షారసమైన నేరమని చాలా మందికి ఇంకా తెలియదు అన్నారు. 2016 లో తీసుకు వచ్చిన వికలాంగుల హక్కుల చట్టం దివ్యాంగులను దయతో చూడవలసిన వర్గంగా కాకుండా సమాన హక్కులు కలిగిన పౌరులుగా గుర్తించిందని ఈ చట్టం ప్రకారం వికలాంగులపై ఏ రకంగా వివక్ష చూపిన వారి గౌరవాన్ని భంగపరిచిన వారి హక్కులను అడ్డుకున్న శిక్షలు తప్పవని స్పష్టంగా పేర్కొంది అన్నారు.
అయినప్పటికీ వాస్తవంగా చూస్తే గ్రామాలు కార్యాలయాలలో ఈ చట్టానికి భయపడే పరిస్థితి కనిపించడం లేదని ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగ ఉద్యోగులు లేదా సేవల కోసం వచ్చిన దివ్యాంగ పౌరులు ఎదుర్కొనే పరిస్థితి మరింత బాధాకరం అని అన్నారు. దరఖాస్తులను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయడం ఫైళ్లను పక్కన పెట్టడం పదేపదే తిరగమంటూ మానసికంగా వేధించడం ఈ చట్ట ప్రకారం నేరాలేఅయినా వాటిపై చర్యలు అతగా కనిపిస్తుంటాయని అన్నారు. వికలాంగ ఉద్యోగిని అతని లోపాన్ని చూపిస్తూ అవమానించడం పని భారం పేరుతో వేధించడం ప్రమోషన్లు లేదా బదిలీలలో వివక్ష చూపడం కూడా చట్ట విరుద్ధమే అని 2016 చట్టం పేర్కొంటుందని అన్నారు. అలాంటి సందర్భాలలో సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు జరిమానాలు అవసరం, అయితే జైల్ శిక్షను విధించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. దివ్యాంగుల ఆస్తుల విషయానికి వస్తే పరిస్థితి మరింత ఆందోళన కరమని దివ్యాంగులని తెలిసి అతని భూమిని అక్రమంగా ఆక్రమించడం బెదిరించడం దౌర్జన్యం చేయడం తరచుగా జరుగుతుందని వికలాంగుల ఆస్తులపై దురాక్రమణ జరిగితే ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలి. వేగంగా పోలీస్ కేసులు నమోదు చేసి బాధితుడికి న్యాయం అందించాలని 2016 చట్టం స్పష్టం చేస్తుందని దివ్యాంగుడి భూమిని ఆక్రమించిన వారిపై జరిమానా తో పాటు జైలు శిక్ష విధించే అధికారం ఈ చట్టం ప్రభుత్వానికి ఇచ్చిందని అయినా గ్రామస్థాయిలో అమలు అవుతున్న దాఖలాలు చాలా తక్కువగా ఉంటాయని అన్నారు. దివ్యాంగులు ఫిర్యాదు చేస్తే వారిని ప్రశ్నించడం రాజీకి ఒత్తిడి చేయడం చట్ట విరుద్ధమే కాకుండా మరో రకమైన మానసిక వేధింపుగా మారుతుందని దివ్యాంగుల హక్కులను పరిరక్షించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా రాష్ట్ర స్థాయి యంత్రాంగం ఎంతవరకు చురుకుగా పనిచేస్తుంది ఒకసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. చట్ట ప్రకారం వికలాంగులపై జరిగే ప్రతి వివక్ష నేరమే అది వ్యక్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగి చేసిన సంస్థ చేసిన శిక్ష తప్పదు అన్నారు. అయినా సమాజంలో ఆ భయం ఇంకా ఏర్పడలేదని దివ్యాంగుల హక్కులు సంక్షేమంగా కాకుండా మౌలిక హక్కులుగా చూడాలని చట్టం స్పష్టం చేసిన అమలులో మాత్రం ఇంకా దయా దృష్టి కోసమే కనబడుతుందని దివ్యాంగుడిని సహాయం కోరే వ్యక్తిగా కాకుండా హక్కులు కోరే పౌరుడిగా గుర్తించినప్పుడే చట్టం జీవం పోసుకుంటుందని ప్రభుత్వ ఉద్యోగులు రెవిన్యూ అధికారులు పోలీసు అధికారులు ఈ చట్టంపై పూర్తిస్థాయి అధికారం కలిగి ఉండడం అత్యవసరమని దివ్యాంగులపైజరిగే ప్రతి వేధింపు స్పష్టమైన శిక్షలు అమలు అయితేనే సమాజంలో మార్పు వస్తుంది అన్నారు. చట్టాలు ఉన్నాయి అనే గర్వం సరిపోదు , అవి బాధితుల జీవితాలలో కనిపించాలి దివ్యాంగులపై వివక్ష చూపే ప్రతి వ్యక్తి శిక్షకు గురి అయ్యే రోజు వచ్చినప్పుడే సమానత్వం నిజమవుతుంది అని మున్నా ముగించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగిరం చేయండి


- వచ్చే నెలలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని
- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2,160 ఇండ్లను ఒకే చోట నిర్మాణం
- మార్చి మొదటి వారంలో సీఎం చేతుల మిదిగా ప్రారంభోత్సవం
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- ప్రతి బ్లాక్ ను తిరిగి పనుల పురోగతి పరిశీలన
- రాష్ట్ర పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి





**హుజూర్నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి, రూ.22,500 కోట్ల బడ్జెట్ తో పనులు వివిధ దశల్లో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం హుజూర్నగర్ లోని రామస్వామి వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్ల పెండింగ్ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ప్రతి బ్లాకు కాలినడకన తిరుగుతూ అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఎలక్ట్రిసిటీ, మొక్కలు నాటడం, వైట్ వాష్ పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్నగర్ నియోజకవర్గంలో నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లుల్లో పనిచేసే వారికి ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకి కొనుగోలు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని కానీ రాష్ట్ర విభజన తర్వాత ఆనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసి డంపింగ్ యార్డ్ మాదిరిగా మార్చిందని మండిపడ్డారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 సంవత్సరాల నా పట్టుదల , కృషి ఆకాంక్షలతో తిరిగి పనులను ప్రారంభించి ప్రాజెక్టును పూర్తిచేసి పేద ప్రజలకు అందించడం నా చిరకాల స్వప్నం నెరవేరుతుందన్నారు. దీనిని నా అదృష్టంగా భావిస్తున్నానని, 1 ప్లాట్ కు రూ. 6 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, భూమి ప్లాట్ తో కలిపి 10 పది లక్షల ఖర్చు అవుతుందని ఒక్క ఫ్లాట్ విస్తీర్ణం 325 స్క్వేర్ ఫీట్ ఉంటుందని వివరించారు. రూ.75 కోట్లతో అంతర్గత రోడ్లు, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కొరకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు, అవసరమైతే రాత్రి, పగలు కూడ ఎక్కువ పనివారిని పెట్టి మార్చి మొదటి వారం కల్లా పెండింగ్ పనులు పూర్తి చేయడం జరుగుతుందని, వెల్లడించారు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మొదటి విడతలో హుజూర్నగర్ లోకల్ లో ఇండ్లు లేని వారికి, నిరుపేదలు, తెల్ల రేషన్ కార్డు కలిగిన 1000 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. రెండవ విడతలో హుజూర్నగర్ నియోజకవర్గంలోని పేదలకు అందించడం జరుగుతుందని ఎంపిక ప్రక్రియలో ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో తాసిల్దార్ లు పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపిక విషయంలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు, ఈ విలేకరుల సమావేశంలో ఎస్పీ కే నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, ఆర్టికల్చర్ పిడి నాగయ్య, ఇతర జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రబీ ముగుస్తున్నా రైతుబంధు ఏది? తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ఆందోళన



గరిడేపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్య సేన): రబీ సీజన్ చివరి దశకు చేరుకున్నా రైతుబంధు నిధులు విడుదల చేయకపోవడంపై సీపీఎంఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం గరిడేపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ప్రవంతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతుబంధు నిధులు అందకపోవడంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని, అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చి పది రోజులు గడిచినా ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబించడం సరికాదన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించి కేవలం లక్ష రూపాయలతో పరిమితం కావడం తగదని విమర్శించారు. ఏడాదికి ఎకరాకు రూ.15 వేల ఇస్తామని చెప్పి ప్రస్తుతం రూ.12 వేలకే పరిమితం చేస్తున్నారని మండిపడ్డారు. రైతుబంధు నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, మిగిలిన ఒక లక్ష రూపాయల రుణమాఫీని పూర్తి చేయాలని, బ్యాంకులతో చర్చించి రైతులకు కొత్త రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు తుమ్మల టేకుమట్ల వెంకన్న, బి. శ్రీనివాస్, తుమ్మల సైదయ్య, అంబటి భిక్షమయ్య, యానాల సోమయ్య, నందిపాటి మట్టయ్య, జుట్టుకొండ కలమ్మ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ కుటుంబానికి న్యాయం లేకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమం...





తమ ప్రభుత్వ హయాంలో జరిగిన మరియమ్మ లాకప్ డెత్ కేసులో పూర్తి న్యాయం చేశామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం రాజేష్ కుటుంబాన్ని అన్యాయానికి గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పక్షాన బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాజేష్ కుటుంబానికి మద్దతుగా నిలుస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేటీఆర్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కెటిఆర్ వెంట మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, గాదరి కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ శ్రీనివాస్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, వనపర్తి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ వద్ద జరగనున్న నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు



- మద్దతు తెలిపిన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు

నేరేడుచర్ల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్య సేన): ఈనెల 27వ తేదీన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మరియు బిసి పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జరగనున్న నిరాహార దీక్షకు బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. గురువారం ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడుతూ.....
బడ్జెట్లో బీసీలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా మన హక్కుల సాధన కోసం మరియు సామాజిక న్యాయం కోసం బీసీ ఇంటిలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ టీ చి చిరంజీవులు నాయకత్వంలో జరగనున్న నిరాహార దీక్షలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకత్వం కూడా పాల్గొననున్నదని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన 21 హామీలలో ఇంతవరకు ఏ ఒక్కటి పూర్తిగా నెరవేరలేదని ముఖ్యంగా ప్రతి బడ్జెట్లో బీసీల సంక్షేమ కోసం 20 వేల కోట్ల రూపాయలు కేటాయించి ఐదు సంవత్సరాల లోగా లక్ష కోట్ల రూపాయల బీసీల అభివృద్ధికి ఖర్చు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు కేవలం 20000 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని అందులో సగం మాత్రమే ఖర్చు పెట్టారని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసి ఆ ఖర్చు కూడా బీసీ పద్దులోనే రాశారని ఇలా బీసీలను మోసం చేయడం తగదని ఆయన అన్నారు మార్చి 20వ తేదీ తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో గత మూడు సంవత్సరాలుగా కేవలం పదివేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారని ఇప్పటికీ 60 వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉన్నదని అందువల్ల మిగిలిన 50 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్లో కేటాయించి బీసీ యువతకు,, బీసీ భద్రతకు ఆ నిధులు కేటాయించాలని ఆయన సూచించారు ప్రజలందరిని సమదృష్టితో చూసి వారి అభ్యున్నతికి పాటుపడాల్సిన పాలకులు , రాజకీయంగా స్థానిక ఎన్నికల్లో 33% ఉన్న రిజర్వేషన్లు కేసీఆర్ 22 శాతాన్ని తగ్గిస్తే నేటి ప్రభుత్వం దాన్ని 17 శాతం తగ్గించడం శోచనీయమని అయినప్పటికీ బీసీలు 60 శాతానికి పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం వారి చైతన్యానికి ఉదాహరణ అని ఇదే చైతన్యాన్ని కొనసాగిస్తూ స్థానిక సంస్థల్లో 42 శాతం పార్లమెంటులో 50% రాజకీయ రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు ఆయన వెంట గురుమూర్తి, వెంకటరమణ నాగమణి పద్మావతి ఉన్నారు.


# ఉద్యోగులు పెన్షన్ దారుల దశాబ్దాల కల నెరవేర్చిన సీఎం. రేవంత్ రెడ్డి

**- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు**



రంగారెడ్డి, ఫిబ్రవరి 26 (సూర్య సేన): ఉద్యోగులు పెన్షన్ దారుల దశాబ్దాల కలను నెరవేర్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే దక్కుతుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. గురువారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉద్యోగులు పెన్షన్ దారులకు 1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపు 1,056 కోట్ల మూల ధనంతో ఉద్యోగుల ఆరోగ్య పథకానికి క్యాబినెట్ ఆమోదం ముద్ర వేయడం తో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులలో ఒక ఆశా కిరణంగా నిలిచింది అనడంలో అతిశయోక్తి లేదు.
గత ప్రభుత్వం కనీసం మొదటి తేదీ నాడు వేతనాలు అందచేయకపోగా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని,
ఉద్యోగ సంఘాలు కూడా అప్పటి ముఖ్యమంత్రికి, తొత్తులుగా మారి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లు గా కొన్ని నియోజకవర్గాలలో శాసనసభ్యులుగా నిలబడేందుకు తమ పదవులను అసోసియేషన్ల పరువును పణంగా పెట్టారని ఎద్దేవా చేశారు. ఇటీవల క్యాబినెట్ నిర్ణయించిన 1,998 వ్యాధులకు నగదు రైతు చికిత్సలు పొందేలా ఉద్యోగులకు అవకాశాలు లభించడం నిజంగా వరం అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగ సంఘాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి ప్రభుత్వం ప్రకటించే అన్ని సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి బాధ్యతను తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు. అదేవిధంగాక్యాబినెట్లో ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ దారుల స్కీములకుఆమోదం తెలిపిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు బట్టి విక్రమార్విక్రమార్క వ్యాఖ్యలు విక్రమార్క లకు అభినందనలు తెలిపారు.

# 24వ వార్డులో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.2 లక్షలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో మంజూరు



**హుజూర్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్య సేన):** హుజూర్‌నగర్ మున్సిపాలిటీ 24వ వార్డులో దీర్ఘకాలంగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు రూ.2 లక్షల నిధులను మంజూరు చేశారు. ఇటీవల ఏర్పాటైన బైపాస్ రహదారి, వేగంగా పెరుగుతున్న నివాసాల నేపథ్యంలో పాత ట్రాన్స్‌ఫార్మర్లు, ఎల్‌టీలైన్ల కారణంగా లోవోల్టేజ్, తరచూ అంతరాయాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. క్షేత్రస్థాయి పర్యటన -- తక్షణ నిర్ణయం
విద్యుత్ శాఖ జిల్లా ఎస్‌సీ శ్రీనివాస్, ఏఈ రాంప్రసాద్‌లతో కలిసి మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, 24వ వార్డు కౌన్సిలర్ యడ్ల విజయ్ కుమార్, 19వ వార్డు కౌన్సిలర్ వల్లభదాస్ కృష్ణ తదితరులు గురువారం వార్డులో పర్యటించారు. విద్యుత్ లైన్ల మార్పు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య వృద్ధి, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు అంశాలపై చర్చించారు. చైర్మన్ విన్నపానికి సానుకూలంగా స్పందించిన అధికారులు తక్షణ చర్యల కోసం రూ.2 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ప్రజల్లో హర్షం
ఏళ్లుగా వేధిస్తున్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభమవ్వడంతో 24వ వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధుల చొరవతో సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది చంద్ర మౌళి, బ్రహ్మారెడ్డి, నాగరాజు, గురవయ్య, జగదీష్, బాబు నాయక్, గోపీచంద్, వీరభద్రం తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

శుక్రవారం, ఫిబ్రవరి 27, 2026

# ఇస్రోకు ఏమైంది?

ఇస్రో ఎంతో విలువైనదిగా భావించే పీఎస్ఎల్వీ రాకెట్ ఇప్పుడు వరుస వైఫల్యాలను ఎదుర్కొంది. ఇస్రో వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) జనవరి 12న పీఎస్ఎల్వీ-సీ62 ద్వారా మొత్తం 16 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపే ప్రయోగాన్ని నిర్వహించింది. వీటిలో ఈఓఎస్-ఎన్1 ఉపగ్రహం కూడా ఉంది. కానీ, రాకెట్ పనితీరులో ఒక లోపం తలెత్తిందని ఇస్రో తెలిపింది. రాకెట్ వెళ్లాల్సిన మార్గం నుంచి పక్కకు తప్పుకుందని వెల్లడించిన ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహిస్తామని చెప్పారు. కిందటేడాది మే నెలలో ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్వీ-సీ61 ప్రాజెక్టు కూడా విఫలమైంది. దీంతో పీఎస్ఎల్వీ రాకెట్లకు ఇది వరుసగా రెండో వైఫల్యమని నిపుణులు భావిస్తున్నారు. ఇస్రో ఇప్పటివరకు పీఎస్ఎల్వీ రాకెట్లతో 63 మిషన్లు పూర్తి చేసింది. చంద్రయాన్-1, మంగళ్యాన్ (మార్స్ ఆర్బిటర్ మిషన్), సూర్యుడిని పరిశోధించే ఆదిత్య ఎల్-1 వంటి కీలక మిషన్లలో ఇస్రో పీఎస్ఎల్వీ రాకెట్లనే ఉపయోగించింది. 2017లో ఒకే మిషన్లో 104 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపి ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ61మిషన్ 2025 మే 18న విఫలమైంది. ఇస్రో చరిత్రలో దీన్ని అత్యంత అరుదైన వైఫల్యాల్లో ఒకటిగా పరిగణిస్తారు. దాదాపు 8 నెలల విరామం తర్వాత, ఇప్పుడు (జనవరి 12) పీఎస్ఎల్వీ రాకెట్ మరోసారి గమ్యాన్ని చేరుకోలేకపోయింది. కానీ, ఈ సమస్య ఇక్కడితోనే ముగియదని మొహాలీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ టి.వి. వెంకటేశ్వరన్ అన్నారు. కిందటేడాది మే నెలలో చేపట్టిన సీ61 ప్రయోగం ఎందుకు విఫలమైందో ఇప్పటికీ స్పష్టమైన కారణాలు తెలియరాలేదు'మామూలుగా ఏ రాకెట్ ప్రయోగం జరిగినా, అది విజయవంతమైనా లేదా విఫలమైనా దాని పనితీరుపై లోతైన విశ్లేషణ జరుగుతుంది. గతంలో ఏదైనా ప్రాజెక్టు విఫలమైతే దానిపై ఇచ్చే 'ఫెయిల్యూర్ అసెస్మెంట్ రిపోర్ట్' చాలా పారదర్శకంగా ఉండేది. పీఎస్ఎల్వీ-సీ61 ప్రాజెక్టుకు సంబంధించిన ఫెయిల్యూర్ అసెస్మెంట్ రిపోర్టును ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపారు. కానీ, ఇప్పటికీ దాన్ని బహిరంగంగా విడుదల చేయలేదు. ఆ ప్రయోగం ఎందుకు విఫలమైందో అసలు కారణాలు ఇప్పటికీ ప్రజలకు తెలియడం లేదుభారత అంతరిక్ష రంగ నియంత్రణ సంస్థ ఇన్-స్పేస్ రాబోయే పదేళ్ల కోసం ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.'ప్రపంచ అంతరిక్ష మార్కెట్లో 2033 నాటికి భారత్ వాటాను 8 శాతానికి పెంచడం. తద్వారా భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 44 బిలియన్ డాలర్లకు చేర్చడమే మా లక్ష్యం' అని తన భవిష్యత్ ప్రణాళికల్లో ఇన్ -స్పేస్ పేర్కొంది. ప్రపంచ అంతరిక్ష మార్కెట్లో 2023 నాటికి భారత్ వాటా 2 శాతంగా ఉందని, భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఇన్-స్పేస్ వెల్లడించింది. ప్రభుత్వ మద్దతు బలంగా ఉండటం, సాంకేతిక అభివృద్ధి, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా ఈ లక్ష్యం సాధ్యమవుతుందని ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్) అభిప్రాయపడింది. 'అంతర్జాతీయ మార్కెట్ను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో ఇస్రో గర్వంగా భావించే పీఎస్ఎల్వీ రాకెట్ రెండుసార్లు విఫలం కావడం ఇస్రోకు ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్లో పీఎస్ఎల్వీ రాకెట్ విశ్వసనీయత ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతుంది' అనే అభిప్రాయం బలపడుతోంది. పీఎస్ఎల్వీకి ఇప్పుడు తగిలిన ఎదురుదెబ్బల నుంచి పాఠాలు నేర్చుకొని తర్వాతి ప్రయోగాలను మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని వార్తా ఏజెన్సీ ఏఎన్ఐతో శాస్త్రవేత్త సువేందు పట్నాయక్ అన్నారు. 'రైలు బోగీలు ఒకదానితోఒకటి ఎలా అనుసంధానమై ఉంటాయో, అలా పీఎస్ఎల్వీ కూడా 4 రాకెట్ల కలయిక. ప్రయోగించడానికి రాకెట్ సిద్ధంగా ఉన్నప్పుడు, కింద నుంచి పైకి వరుసగా పీఎస్1, పీఎస్2, పీఎస్3, పీఎస్4 అనే నాలుగు విభాగాలు అనుసంధానమై ఉంటాయి. ఇందులో పీఎస్1, పీఎస్3లలో ఘన ఇంధనం ఉంటుంది. మిగతా రెండింటిలో ద్రవరూప ఇంధనం నింపుతారు' అని ఆయన వివరించారు.'పీఎస్1లో ఉండే ఘనరూప ఇంధన రాకెట్, భూమి నుంచి గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకంగా పైకి లేవడానికి కావాల్సిన ప్రొపల్షన్ను అందిస్తుంది. ఈ దశలో నిశ్చల స్థితిలో ఉన్న రాకెట్ థ్రస్ట్ను అందుకొని పైకి కదులుతుంది. అయితే ఈ దశలో భూమి నుంచి కొన్ని కిలోమీటర్ల ఎత్తు వరకే రాకెట్ ఎగరగలదు' అని ఆయన వివరించారు.'పీఎస్2లో ద్రవ ఇంధనం ఉంటుంది. రాకెట్ ఏ దిశలో వెళ్లాలనే అంశాన్ని ఇది నిర్ణయిస్తుంది. అలాగే, రాకెట్ ఏ కక్ష్యలోకి వెళ్లాలో కూడా ఈ దశలోనే ఖరారవుతుంది. దీని తర్వాత మూడో దశలో మళ్లీ ఘన ఇంధనాన్ని ఉపయోగించుకొని అంతరిక్షంలో రాకెట్ మరింత ఎత్తుకు వెళుతుంది. చివరిదైన నాలుగో దశలో ద్రవ ఇంధనం ఉంటుంది. ఇది ఉపగ్రహాలను వాటి నిర్దేశిత కక్ష్యలో కచ్చితంగా ప్రవేశపెట్టేలా చేస్తుంది' అని వెంకటేశ్వరన్ తెలిపారు. పీఎస్ఎల్వీ-సీ62 ప్రాజెక్టులో రాకెట్ మూడో దశ వరకు అనుకున్న విధంగానే ముందుకు సాగిందని వెంకటేశ్వరన్ చెప్పారు.

# ప్రారంభమైన పులుల లెక్కలు..!



మహబూబ్ నగర్: పులుల లెక్క, మొత్తం అటవీ జీవవైవిధ్యాన్ని అంచనా వేయడానికి అటవీ శాఖ సిద్ధమైంది. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026ను నిర్వహించడానికి సన్నాహాలు పూర్తి చేసింది. రాష్ట్రంలో పులులు, వాటి ఆహారమైన శాఖాహార జంతువులను కూడా లెక్కిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న 3,053 అటవీ ప్రాంతాలలో క్షేత్రస్థాయి డేటా సేకరణ జరుగుతుంది. ఈ సర్వేలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్, వన్యప్రాణుల అభయారణ్యాలు, అభయారణ్యాలు, ఇతర అటవీ ప్రాంతాలు ఉంటాయి. తెలిసిన పులుల కదలిక జోన్లపై మాత్రమే కాకుండా.. వాటి ఆవాసాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ లెక్కింపు జరుగుతుంది. శిక్షణ పొందిన అటవీ శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు ట్రాన్సెక్ట్ లైన్లు వేయడం ద్వారా, టైగర్ పగ్మార్క్లు, స్కాట్ నమూనాలు, స్క్రాచ్ మార్క్లు వంటి సంకేతాలను నమోదు చేయడం ద్వారా క్షేత్రస్థాయి సర్వేలను నిర్వహిస్తారు. అటవీ నివాస పరిస్థితులు, మానవ కార్యకలాపాల ప్రభావంపై డేటాను కూడా మొబైల్ అప్లికేషన్లను ఉపయోగించి సేకరిస్తారు. ఈ కార్యక్రమంలో 1,129 మంది వాలంటీర్లు నమోదు చేసుకున్నారని అధికారులు తెలిపారు. చిచిఈ, ఊఎఐఊ, యానిమల్ వారియర్స్, డెక్కన్ బర్డర్స్, ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ వంటి ప్రభుత్వేతర సంస్థలు దాదాపు 430 మంది శిక్షణ పొందిన సభ్యులతో ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నాయి. అటవీ విభాగాల అవసరాల ఆధారంగా జిల్లా వారీగా వాలంటీర్లను నియమించారు. శాఖాపరమైన పర్యవేక్షణలో డేటా సేకరణలో సహాయం చేస్తారు. సేకరించిన డేటాను కెమెరా ట్రాపింగ్, శాస్త్రీయ విశ్లేషణతో కూడిన తదుపరి దశలలో పులుల సంఖ్య, ఇతర వన్యప్రాణుల స్థితిని సమగ్రంగా అంచనా వేయడానికి ఉపయోగిస్తారు. పులి అడుగులు, చెట్లకు గోకే గుర్తులు, మలం ఆధారంగా వాటి ఆచూకీ తెలుసుకుంటారు. ఇందుకోసం టెక్నాలజీని వాడుతారు. ఇప్పటిదాకా పులుల సంఖ్యపై కచ్చితమైన సమాచారం లేదు. దీంతో వాటి సంరక్షణ చర్యలు ఇబ్బందులు అయ్యేవి. తాజాగా పులుల గణనతో ఆ సమస్య తీరనుంది.

రాబందును పట్టించిన జీపీఎస్: మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం బహిరన్ దిబ్బ గ్రామ శివారులో ఒక రాబందు కనిపించింది. నిజానికి రాబందులు కనిపించడం అరుదు కదా. దీంతో గ్రామస్థుల్లో భయం మె?దలైంది. ఆకాశం నుంచి అకస్మాత్తుగా వచ్చిన ఈ పక్షిని చూసిన జనాలు ఆలోచనల్లో పడ్డారు. ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఇక ఆ పక్షి కాళ్లకు స్టిక్కర్లు, నంబర్లు, చిన్న పరికరాలు ఉండటంతో ఆశ్చర్యంగా చూశారు.

అయితే కొందరు యువకులు పరికరాలను చూసి ఏదైనా గూఢచారి పక్షి కావొచ్చు అని అనుమానం వ్యక్తం చేశారు. మరికొందరైతే గ్రామానికి ఏదైనా కీడు జరుగుతుందని కూడా మాట్లాడుకున్నారు. ఈ రాబందుకు సంబంధించిన విషయం సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఈ విషయం అటవీ శాఖ అధికారులకు కూడా తెలిసింది. దీంతో వారు రంగంలోకి దిగారు.

దీనిపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వికాస్ క్లారిటీ ఇచ్చారు. దేశంలో అంతరించిపోతున్న రాబందుల జాతిని కాపాడేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంరక్షణ ప్రాజెక్టును అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే.. రాబందుల కదలికలు, నివాస ప్రాంతాలు, ఆహార లభ్యత లాంటి అంశాలను అధ్యయనం చేసేందుకు వాటి కాళ్లకు జీపీఎస్ ట్రాకర్లు, గుర్తింపు ట్యాగులు అమర్చుతున్నారన్నారు. ఈ రాబందులు దేశవ్యాప్తంగా ఎక్కడ తిరిగినా.. వాటి లొకేషన్ను వైల్డ్ లైఫ్ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా రాబందుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన శాస్త్రీస సమాచారం సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. రాబందుల రక్షణ అందరి బాధ్యత అని చెప్పారు. ఈ పక్షులకు హాని కలిగించినా.., పట్టుకునేందుకు ప్రయత్నించినా.. వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థులు ఎలాంటి భయం లేకుండా రాబందును పట్టించుకోకుండా వెళ్లాలని చెప్పారు.

# అనేక దేశాల్లో అస్థిరతలకు కుట్రలు!

ప్రపంచంపై పెత్తనం సాగించాలన్న ట్రంప్ రాజ్యకాంక్ష కారణంగా అనేక దేశాల్లో అస్థిరత నెలకొంటోంది. అయితే సుంకాలు లేదంటే బెదరింపులు..మరీ అయితే దాడులు అన్న మంత్రాన్ని ఎంచుకున్న ట్రంప్ రంపం కోతలు పెడుతున్నారు. అనేక దేశాలు ఇప్పుడు ట్రంప్ గుప్పిట్లో ఇరుక్కున్నాయి. పైకి తీయగా మాట్లాడుతూ..తన ధృతరాష్ట్ర కౌగిలిని బిగిస్తున్నారు. వెనిజులా తరవాత ఇరాన్లో అదే తరహా సన్నాహాలకు దిగినా ఎందుకనో వెనకడుగు వేశారు. అమెరికా సిఐఎ ఇప్పుడు ప్రపంచంలో చిచ్చు పెట్టే పనిలో ఉంది. శ్రీలంక,బంగ్లాదేశ్,నేపాల్, ఇరాన్, ఇరాక్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక దేశాల్లో అంతర్గత కలహాలకు ఆజ్యం పోస్తోంది. భారత్ను దెబ్బతీసేందుకు నానారకాల గడ్డీ కరిచింది. సిఐఎ గుప్పిట తెలియ కుండానే పడ్డ ఎందరో తమ దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. అందులో భారత్లోని కొందరు నేతలు కూడా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఎందుకంటే కొంతకాలంగా భారత్లో అస్థిరతకు అనేక రకాల ప్రయత్నాలు సాగాయి. మణిపూర్ అల్లర్లు, రైతుల ఆందోళనలు, సర్కు వ్యతిరేకంగా ఆందోళనలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, బంగ్లాను ఎగదోయడం, పాక్కు పాలుపోసి పెంచడం వంటివన్నీ భారత్లో అస్థిరతకు కారణాలుగా చూడాలి. తాజాగా ఇరాన్లో సాగుతున్న ఆందోళనలను అమెరికా ఎగదోస్తోంది. అక్కడి ప్రజల్లో విషం నిండానికి ప్రయత్నం చేస్తోంది. అయితే ఇరాన్పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి వెనక్కి తగ్గినట్టే కనిపిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేపట్టిన నిరసనకారుల అణచివేత విషయంలో టెహ్రాన్ మొత్తబడినట్లు కనిపిస్తోందని పేర్కొన్న ఆయన.. సమీప భవిష్యత్తులో ఆ దేశంపై దాడి చేయబోమన్న సంకేతాలిచ్చారు. దనీఇకి కూడా కారణం లేకపోలేదు. ఇరాన్పై దాడులకు దిగితే ఆ దేశంలో అనిశ్చితి మరింత పెరిగే ముప్పుండటంతో పాటు అది దీర్ఘాకాలిక యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వచ్చాయి. అలాగే ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉండటం క ఊడా అమెరికా గమనించి ఉంటుంది. పరిమిత స్థాయి సైనిక చర్యతో ఆగిపోకుండా దీర్ఘకాలం పాటు దాడులు కొనసాగించక తప్పని పరిస్థితులు నెలకొంటే కొత్త తలనొప్పులు రావచ్చని ట్రంప్కు సలహాలు అందాయని అంటున్నారు. అందుకే సైనిక చర్యపై ట్రంప్ నిర్ణయం మార్పునకు కారణమైనట్లు తెలుస్తోంది. నిరసనకారులపై ఉక్కుపాదం మోపితే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ పదేపదే హెచ్చరించాక కొంత తగ్గారని గమనించాలి. 24 గంటల్లోనే టెహ్రాన్పై వాషింగ్టన్ సైనిక చర్యకు దిగడం ఖాయమనీ అంతా అనుకున్నారు. పశ్చిమాసియాలోని పలు వైమానిక స్థావరాల నుంచి అమెరికా హడావుడిగా తన బలగాలను కొంతమేర ఉపసంహరించుకోవడంతో సైనిక చర్య తప్పదన్న వార్తలకు బలాన్నిచ్చాయి. అయితే ట్రంప్ కొంత తెలివిని ప్రదర్శించారనే అనుకోవాలి. అందుకే ప్రస్తుతానికి సైనిక చర్య ప్రయత్నాలు నిలిచిపోయినట్టే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో చురుగ్గా పాల్గొన్న ఎర్ఫాన్ సొల్తానీ అనే 26 ఏళ్ల యువకుడికి ఈ నెల 14న మరణశిక్ష అమలు చేయాలని ఇరాన్ తొలుత భావించింది. కానీ చివరి నిమిషాల్లో ఆ శిక్ష అమలును నిలిపివేసింది. సైనిక చర్యపై ట్రంప్ వెనక్కి తగ్గడానికి ఇది బాగా ఉపయోగపడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్పై దాడుల విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గడానికి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు కూడా ఓ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇరాన్ అంత తేలికగా తలొగ్గబోదని ట్రంప్నకు నెతన్యాహు హితబోధ చ ఏసి ఉంటారని కూడా అంటున్నారు. గతంలో టెహ్రాన్పై సైనిక చర్యను కోరిన నెతన్యాహుయే ఇప్పుడు దాడులు వద్దని స్వయంగా చెప్పడం ట్రంప్ను పునరాలోచనలో పడేసి ఉంటుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. గల్ఫ్లో అమెరికా మిత్రదేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ వంటి దేశాలతో పాటు ఈజిప్టు కూడా సైనిక చర్య నివారణకు ట్రంప్తో ముమ్మరంగా దౌత్య ప్రయత్నాలు చేశాయి. ఇరాన్పై దాడులు ప్రాంతీయంగా యుద్ధమేఘాలకు కారణమవుతా యని, దానివల్ల అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనవుతుందని సూచించాయి. అయితే ఇరాన్లో నిరసనకారులపై హత్యాకాండను ఆపడమే తన ప్రాథమిక లక్ష్యమని ఆయా దేశాల అధికారులతో ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ ఆ దిశగా సంకేతాలిస్తే సైనిక చర్యకు దిగబోనని స్పష్టం చేశారు. ఆపై కొన్ని గంటలకే ఎర్ఫాన్ సొల్తానీ మరణశిక్షను టెహ్రాన్ నిలిపివేయడం, 'ఇది శుభవార్త.. ఇదే కొనసాగుతుందని ఆశిస్తున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిరసనకారుల మరణశిక్షలను నిలిపివేసినందుకు ఇరాన్కు ట్రంప్ కృతజ్ఞతలు తెలపడం గమనార్హం. ఇదిలావుంటే ఇరాన్ అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదు ర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారింది. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల బెదిరింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యం...ఇరాన్ అంతర్గత కలకలిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని హెచ్చరిస్తున్నాయి. సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్ఔట్ కారణంగా హత్యలు, అరెస్టులపై ఖచ్చితమైన సమాచారం అందడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి. 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శన లు నమోదయ్యాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణిం చారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబం ధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి.

# మంత్రుల చుట్టూ వరుస వివాదాలు?

హైదరాబాద్, : రకరకాల ఆరోపణలు.. రకరకాల వివాదాలు.. తెలంగాణ మంత్రుల చుట్టూ కనిపిస్తున్న పరిణామాలు ఇవే.! ఇవిప్పుడు మరింత రచ్చకెక్కాయా అనే చర్చ పొలిటికల్ సర్కిల్స్లో వినిపిస్తోంది. దీంతో తెలంగాణ రాజకీయం పొగలు కక్కుతోంది. మంత్రుల మధ్య విభేదాలు, వివాదాలు.. ఉన్నతాధికారులకు శాపంగా మారుతున్నాయా? మంత్రుల తీరుపై నిఘా పెట్టిన సీఎం రేవంత్.. పూర్తి స్థాయిలో ఆరా తీయడం స్టార్ట్ చేశారా? అసలేం జరుగుతోంది..జూపల్లి నుంచి ఇప్పుడు భట్టి వరకు.. తెలంగాణలో మంత్రుల చుట్టూ వరుస వివాదాలు కనిపిస్తున్నాయ్. మరికొందరు మంత్రులపై వినిపిస్తున్న ఆరోపణలు.. ఇంకొందరు మంత్రుల మధ్య కనిపిస్తున్న విభేదాలు.. తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తున్నాయ్. ఈ పరిణామాలు సీఎం రేవంత్కు కొత్త తలపోటుగా మారుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ మధ్యే ఓ మంత్రిపై కథనం ప్రసారం కావడం..తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా కాక పుట్టించగా.. ఇప్పుడు ఆ వివాదం కొత్త మలుపు తీసుకుంది. బొగ్గు గనుల వ్యవహారం తెరమీదకు వచ్చింది. మంత్రుల మధ్య విభేదాలకు, లీక్లకు కూడా.. బొగ్గు బ్లాక్లవ్యవహారమనే గుసగుసలు వినిపించ డం.. కథనాలు రావడంపై ఇప్పుడు తెలంగాణలో కొత్త చర్చ మొదలైంది. ఇది అటు తిరిగి.. డిప్యూటీ సీఎం భట్టి టార్గెట్ అయ్యేలా చేసింది. దీంతో ఆయన స్ట్రాంగ్గా రియాక్ట్ అయ్యారు. ఆ గనుల కోసం కొత్తగా టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం మాత్రమే కాదు.. గతంలో మరికొందరు మంత్రుల చుట్టూ ఇలాంటి ఆరోపణలు, వివాదాలే వినిపించాయ్. సీనియర్ ఐఏఎస్ సయ్యద్ అలీ ముర్తజా రిజ్వి, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్య వివాదం.. అప్పట్లో తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టించింది. రిజ్వి తన ఆదేశాలు పట్టించుకోవడం లేదని ఆరోపించిన జూపల్లి.. స్వయంగా ఓ లేఖ రాయడం అప్పట్లో కలకలం రేపింది. ఆ తర్వాత ఈఎపిసోడ్లో ట్విస్టుల మీదట్విస్టులు కనిపించా య్. రిజ్వి వీఆర్ఎస్ ఆమోదించొద్దంటూ సీఎస్తో పాటు సీఎంకు జూపల్లి మరో లేఖ రాయడం.. విభేదాలను మరింత బహిర్గతం చేసినట్లు అయింది. ఇకఅటు మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలు.. ఆ తర్వాత జరిగిన పరిణామాలు.. హస్తం పార్టీలో కొద్దిరోజుల కింద క్రియేట్ చేసిన తుఫాన్ అంతా ఇంతా కాదు. సీఎం రేవంత్, సలహాదారు నరేందర్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు..: మాజీ ఓఎస్డీ కోసం టాస్క్ఫోర్స్ పోలీసులు వెళ్లినప్పుడు.. సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలు అప్పట్లో కలకలం రేపాయ్. సీఎం రేవంత్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి.. తన తల్లిదండ్రులపై కుట్ర చేస్తున్నారంటూ సుస్మిత ఘాటు విమర్శలు చేశారు. కొండా సురేఖ, మురళికి ఏం జరిగినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దీంతో ఇటు కాంగ్రెస్ పార్టీలో.. అటు అధికారవర్గాల్లో తీవ్ర దుమారం రేగింది. ఈ పరిణామాల మధ్య జరిగిన కేబినెట్ భేటీకి కూడా సురేఖ దూరంగా ఉండడం.. విభేదాలను మరింత స్ట్రాంగ్ చేసింది. ఆ తర్వాత కొండా సురేఖ స్వయంగా సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. దీనికి ముందు.. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటికి.. దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ మధ్య వివాదాలతో.. జరిగిన రచ్చ అంతా ఇంతా కాదు. ఇద్దరు మంత్రుల పంచాయితీ ఢిల్లీ హైకమాండ్ వరకు వెళ్లింది. ఇక మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలతో.. మంత్రి పొంగులేటికి విభేదాలు ఎప్పటి నుంచో కొనసాగుతున్నాయ్. చివరికి ఓ ప్రభుత్వ భూమి విషయంలో కోర్టులో పిటిషన్ వేసే వరకు వెళ్లింది పంచాయితీ. ఇలా ఒకదాని తర్వాత ఒకరు వివాదాలు తెరమీదకు వస్తుంటే.. ఒకరి తర్వాత ఒకరిపై వరుసగా ఆరోపణలు వినిపిస్తున్నాయ్. కట్ చేస్తే ఎక్కడో పుట్టిన వివాదం.. రకరకాల మలుపులు తిరిగి.. బొగ్గు గనుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చింది. ఈ వ్యవహారంలో డిప్యూటీ సీఎం భట్టి చుట్టూ ఆరోపణలు వినిపించగా.. సీఎం రేవంత్ సీరియస్గా రియాక్ట్ అయ్యారు. వరుస వివాదాలు, ఆరోపణలు.. ప్రతిపక్షానికి ఆయుధంగా మారి.. పార్టీని ఇరుకున పెట్టేలా కనిపిస్తున్నాయ్. దీంతో సీఎం రేవంత్ వీటిపై నజర్ పెంచినట్లు తెలుస్తోంది.

సూర్యసేన

దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9951241048

# భారత్ మార్కెట్ కబలించేందుకు అమెరికా కుట్రలు



**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** అమెరికా సామ్రాజ్యవాదం భారత్ కు హాని చేస్తుందని దేశంలో మోడీ ప్రభుత్వం చేతకానితనం మూలంగానే దేశ మార్కెట్ ను కబలించేందుకు అమెరికా ప్రయత్నం చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గశీ సమావేశంలో ఆమె మాట్లాడుతూదేశంలో బిజెపి ఆధీనంలోని మోడీ ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెట్టిందని విత్తన చట్టంతో అమెరికాకు లాలూచీ పడుతుందని ఇది సిగ్గు పడాల్సిన విషయమని అన్నారు . ప్రపంచాన్ని ట్రంప్ బెదిరిస్తున్నాడని పేరు చెప్పకుండా భారత్ ను ఆంక్షలు విధిస్తున్నాడని విమర్శించారు. భారతదేశంలో అమెరికా ఉత్పత్తులను అమ్ముకునేందుకు వీలు లేకుండా అడ్డుకున్నందుకు 25% జరిమాన వేశాడని, అమెరికాలో మనం వస్తువులు అమ్ముకోవడానికి వెళ్తే మరో 25% సుంకాల విధిస్తున్నాడని రష్యా వద్ద పెట్రోల్ ఉత్పత్తులు కొనకుండా బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఈ విధానాలకు మోడీ ప్రభుత్వం తల వంచిందని విమర్శించారు. అదాని అంబానీ లకు మేలు చేయడం కోసమే మోడీ ప్రభుత్వం అమెరికాకు తలగ్గిందని దుయ్యబట్టారు. భారత్ పై అమెరికా విధించిన సుంకాలకు వ్యతిరేకంగా మోడీ ప్రశ్నించక పోవడంతో అమెరికాలోని భారతీయ సంతతికి చెందిన ఇద్దరు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదించి భారతపై విధించిన సుంకలను రద్దు చేయించారని అన్నారు. అమెరికా ధాన్యం, పాలు కూరగాయలు భారత్ మార్కెట్లో విక్రయిస్తే దేశ రైతుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేయడంతో ట్రంపు సుంకాలు 18 శాతానికి తగ్గించాడని బిజెపి అంటుందని ఇది వాస్తవం కాదని ట్రంప్ అధికారంలోకి రాకముందు కేవలం మూడు శాతమే భారతపై సుంకాలు ఉండగా ఇప్పుడిది 18 శాతానికి పెరిగిందని అన్నారు. భారత ప్రయోజనాలను మోడీ ప్రభుత్వం అమెరికాకు తాకట్టు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా రౌడీయిజాన్ని మోడీ ఖండించలేదని ప్రపంచ దేశాలన్నీ ఖండించాయని అన్నారు. అమెరికాకు మోడీ అమిత్ షాలు దాసోహం అయ్యారని విమర్శించారు. మోడీ అమిత్ షాలు భారత్ భక్తులు కాదని అమెరికా ట్రంప్ భక్తులు అని ఎద్దేవా చేశారు. దక్షిణ అమెరికాలో వామపక్ష గాలి వీస్తుందని అమెరికా తట్టుకోలేక పోతుందని అందుకే సోషలిస్టు దేశాలపై ఆగ్రహం పెంచుకుంటుందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా సమస్యలు పెరుగుతున్నాయని ప్రజా ఉద్యమాలు పెరుగుతున్నాయని యువత తిరుగుబడుతుందని శ్రీలంకలో యువత తిరుగుబడడంతో ఎర్రజెండా అంది పుచ్చుకొని అధికారంలోకి వచ్చిందని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం ఎర్రజెండా విస్తరించకపోవడంతో తిరుగుబాటును అమెరికా తనకు అనుకూలంగా మార్చుకుంటుందని వాడుకుంటుందని అన్నారు పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా తిరగబడే యువతకు ఎర్రజెండా అండదండగా ఉంటుందని అన్నారు. అలాగే దేశంలో అన్ని ప్రాంతాల్లో ఎర్రజెండా విస్తరించాలని ప్రజా ఉద్యమాలను అందిపుచ్చుకొని ఎర్రజెండా ఎగరవేగాలని అన్నారు. ప్రజా ఉద్యమాల్లో ఎర్రజెండా లేకుంటే మతోన్మాదులు ప్రాంతీయవాదులు చొరబడుతున్నారని ప్రజలకు నష్టం కలిగించే విధానాలను తీసుకొస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పై అసంతృప్తి పెరగడంతో ఎర్రజెండా బలహీనంగా ఉండడంతో బిజెపి అందిపుచ్చుకొని అధికారంలోకి వచ్చిందన్నారు. కమ్యూనిస్టులు బలహీన పడటంతో నిరంకుశ ఫాసిస్ట్ శక్తులు బలపడుతున్నాయని నయా ఫాసిస్టు లక్షణాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని పార్లమెంట్ ప్రజా సమస్యలు చర్చకు రావడం లేని మోడీ తనకు అనుకూలమైన బిల్లులు పాస్ చేయించుకొని పార్లమెంటు మూసేస్తున్నాడని విమర్శించారు. బిజెపి విధానాలను వ్యతిరేకించడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో కాంగ్రెస్ కూడా ముందుకు రావడంలేదని అది కూడా రేపు అధికారంలోకి వస్తే అదాని అంబానీలకు సేవ చేయాల్సి వస్తుందని విమర్శించారు. దేశంలో కార్మికులు 150 ఏళ్లుగా సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ పార్లమెంట్ వేదికగా రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికుల భవిష్యత్తును బుగ్గిపాలు చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగ విత్తన చట్టం రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉందని విదేశీ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండి రాష్ట్ర రైతుల ప్రయోజనాలను దివాలా తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా ఉపాధి హామీ చట్టాన్ని నేరుగార్చారని పేద కూలీల పొట్ట కొడుతున్నారని కూలీలను మభ్యపెట్టి రాముని పేరుతో భజన చేస్తున్నారని ఈ విషయంలో కాంగ్రెస్ స్పందించకపోవడం శోచనీయమన్నారు. రైతాంగానికి ఉచిత విద్యుత్తు గృహాలకు పేదలకు దళిత గిరిజనులకు ఉచిత విద్యుత్తు రద్దు చేసేందుకే విద్యుత్ సవరణ బిల్లు తీసుకొచ్చారని ఇది రైతాంగం మనుగడకు ముప్పని అన్నారు. అను విద్యుత్ ఉత్పత్తిని ప్రైవేటుపరం చేసి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టేందుకే శాంతి బిల్లు తెచ్చారని ఇది ప్రమాదకరమైనదన్నారు అను విద్యుత్ ఉత్పత్తిలో ప్రమాదాలు జరిగితే దేశంలో ఎంతో మంది ప్రజలు నష్టపోతారని వికలాంగులు అవుతారని అన్నారు. జమిలి ఎన్నికల పేరుతో బిజెపి ప్రభుత్వం ముందుకు వస్తుందని దేశ ప్రయోజనాలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రజలను మభ్య పెట్టాలని చూస్తుందని విమర్శించారు. ఒకే దేశం ఒకే రాష్ట్రం ఒకే మతం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇది దేశ ప్రయోజనాలను విఘాతం అని అన్నారు. దేశంలో రాష్ట్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అక్కడ రాహుల్ గాంధీ ఇక్కడ రేవంత్ రెడ్డి వ్యతిరేకించాలని ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ పొత్తు ఆత్మహత్య సదృశ్యమని తద్వారా టిఆర్ఎస్ కు తీరని నష్టం జరుగుతుందని బిఆర్ఎస్ ను మింగేయాలి బిజెపి చూస్తుందని అన్నారు. దేశంలో సర్వేల పేరుతో ముందుకు వచ్చిన బిజెపి ప్రభుత్వం వివిధ రాష్ట్రాలలో బిజెపికి ఓటు వేయని వారిని గుర్తించి ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తుందని ఇది పచ్చి నియంతృత్వం అని అన్నారు. తద్వారా తమ ఓటును నిరూపించుకునేందుకు ప్రజలు అనేక పాటు పడాల్సి వస్తుందని అన్నారు. తద్వారా ముస్లింలు ఓటు హక్కు కోల్పోతారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 50, 60 శాతం పెట్రో ముడి చమురు ధరలు తగ్గిన దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గలేదని అన్నారు. దేశ ప్రజల జేబులను మోడీ లూటీ చేస్తున్నాడు అని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నె వెంకటేశ్వర్లు,కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు కోట గోపి పాల్గొన్నారు.

# పాస్టర్ ఉప్పెల్లి సత్యం బాబు కుటుంబానికి బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ...



**– మ్యానేజింగ్ డైరెక్టర్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్**
**– పరామర్శించిన బిషప్ దుర్గం ప్రభాకర్ తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు**

**అనంతగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** మండల కేంద్రంలో గ్రేస్ గాస్పల్ గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సీనియర్ పాస్టర్ ఉప్పెల్లి సత్యం బాబు (48 ) ఇటీవల కాలంలో ద్వారాకుంట గ్రామ సమీపంలో రోడ్డు యాక్సిడెంట్ లో ప్రమాదవశత్తు మరణించడం బాధాకరం అనీ, సూర్యాపేట జిల్లాలో మంచి సేవకులను కోల్పోవడం బాధాకరం అనీ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. వారికి భార్య ఉప్పెల్లి కాంతమ్మ (42),పెద్ద కుమార్తె జ్యోష్ణ మణి (22),ఉప్పెల్లి అలేఖ్య (18) కుమారుడు ఉప్పెల్లి నవజీవన్ (16) మరియు పాస్టర్ సత్యం బాబు తండ్రి ఉప్పెల్లి యోసేపు తల్లి ఉప్పెల్లి మాణిక్యమ్మ వారిని కుటుంబ సభ్యులను పరామర్శించి, బేతెస్థ ఫౌండేషన్ తరుపున మ్యానేజింగ్ డైరెక్టర్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ క్వింటా బియ్యం ఇచ్చి చేయూత అందించారు.

అనంతరం పాస్టర్ మాడుగుల సుందర్ రావు మాట్లాడుతూ బేతెస్థ ఫౌండేషన్ ను అభినందించారు.ల

పాస్టర్ సత్యం బాబు కి అనంతగిరి, కోదాడ, చీమ్మిర్యాల, పాలరాం గ్రామాలలో పరిచర్య చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో అనంతగిరి మండల అధ్యక్షులు పాస్టర్ ధరవత్ దానియేలు,కోదాడ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఈ. రాజేష్,బ్రదర్ కంచపోగు రామారావు,రెవ. బొక్క ఏలీయా రాజు,సూర్యాపేట రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ.ఏర్పుల క్రీస్టోఫర్,పాస్టర్ జాన్ మార్క్,పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి కృషి...



**– అకాలంగా మరణించిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా..**
**– పోలీస్ ఆరోగ్య భద్రత ఇన్స్యూరెన్స్ చెక్కు అందజేత**
**– జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్**

**సూర్యాపేట క్రైమ్, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** జిల్లా పోలీస్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన కృష్ణయ్య కుటుంబానికి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆరోగ్య భద్రత ఇన్సూరెన్స్ నగదు చెక్కును అందజేశారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. సిబ్బంది ఆరోగ్యం పై దృష్టి సారించాలి వ్యాయామం చేయాలి, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి అని కోరారు. సిబ్బంది కుటుంబాలకు ఆరోగ్య భద్రత పథకం బాసట గా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్, సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం, సిబ్బంది ఉన్నారు.

# మార్చి 1న జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి...

**– హిందూ సమ్మేళన సంచాలను సమితి అల్మాస్గూడ బస్తి**


**రంగారెడ్డి, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** హిందువుగా గర్వించు హిందువుగా జీవించు గడప లోపల కులం గడప దాటితే మనమంతా హిందువులం, అనే ట్యాగ్ లైన్ తో మార్చి ఒకటో తేదీన సాయంత్రం నాలుగు గంటలకు హనుమాన్ దేవాలయ ప్రాంగణం అల్మాస్గూడలో నిర్వహించే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని హిందూ సమ్మేళనం సంచలన సమితి అధ్యక్షులు మారూరు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు డాక్టర్ తాడూరి వెంకటరమణ, కార్యదర్శి పెరుమాళ్ళ నవీన్ రెడ్డి, కోశాధికారి జిల్లెల్ల శ్రీధర్ రెడ్డి లు కోరారు. గురువారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ దేశానికి ఆత్మ హిందూ ధర్మ హిందూ సంస్కృతి సాంప్రదాయాలని కావున హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరికి మన దేశాన్ని తిరిగి విశ్వ గురువుగా నిలుపాలని లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925లో ప్రారంభించబడి ఈ 100 సంవత్సరాల ప్రయాణంలో అనేక ఎత్తు పల్లాలు చూసిందని నేటి కాలమాన పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాలను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరమని వారు అన్నారు. హిందూ సమాజం పట్ల గౌరవభావం ఏకాత్మతా భావన స్వధర్మం పట్ల అంకితభావం సేవాగుణం వంటి వాటిని వికసింపజేసేందుకు మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ హిందూ సమ్మేళన కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసం నిర్వహిస్తున్న ఈ సమ్మేళనం మన గ్రామాలలో మన బస్తీలలో హిందుత్వ వాతావరణ నిర్మాణం చేయడం మతమార్పిడి నివారించడం అనే భావనను నిర్మాణం చేయడం మన దేవాలయ వ్యవస్థను కాపాడుకోవడం సమాజంలో సామాజిక సామరస్యత నిర్మాణం చేయడం కుటుంబ వ్యవస్థను బలోపేతం చేసుకోవడం మనందరి బాధ్యత అని ఇదే ఈ హిందూ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని అన్నారు. అదేవిధంగా అల్మాస్గూడ బస్తి మరియు పరిసర ప్రాంత కాలనీలో ఉన్న ప్రతి వీధి నుంచి వందలాది మంది కుటుంబాలతో మరియు బంధుమిత్రులతో పాల్గొనే ప్రయత్నం చేయాలని కోరారు.

కార్యక్రమం అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురాణపీఠం అనంతసాహితీ, అనంతానంద భారతి స్వామి, ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ , ప్రముఖ హైకోర్టు న్యాయవాది మహిళా వక్త మౌనిక సుంకర హాజరవుతారని వారు తెలిపారు.

# హెడ్ కానిస్టేబుల్స్ గా ఉద్యోగోన్నతి....



కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్య సేన): కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న కె.విద్యాసాగర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ ను ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ వెంట పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.



శ్రీ లక్ష్మినృసింహాస్వామి వారి తిరుకళ్యాణము
మరియు
బ్రహ్మోత్సవములు, ఉర్లుగొండ.

**మార్చి 03 నుండి మార్చి 08 వరకు**

ది. 03-03-2026 మంగళవారం తెల్లవారుజామున (తెల్లవారితే బుధవారం) 4-30 ని॥లకు
**కళ్యాణోత్సవము**

ది. 04-03-2026 బుధవారం రాత్రి
అశ్వవాహనం, అన్నవరగూడెం ఊరేగింపు

ది. 05-03-2026 గురువారం రాత్రి
గరుడసేవ, ఉర్లుగొండ ఊరేగింపు

ది. 06-03-2026 శుక్రవారం రాత్రి
హనుమంతుని సేవ, సర్వారం ఊరేగింపు

ది. 07-03-2026 శనివారం రాత్రి
శేషవాహనం, కర్మాయలగూడెం ఊరేగింపు

ది. 08-03-2026 ఆదివారం మ॥గం॥ 12-00 లకు
గాంధోళి ఉత్సవం, జాతర.

కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి, కృతార్థులు కాగలరని ప్రార్థన.

కొండపల్లి వెంకటలక్ష్మి నర్సింహా రెడ్డి
చైర్మన్.
సెల్: 98496 37172

ఇట్లు
దేవాలయ కమిటి, ఉర్లుగొండ.

గమనిక : మాస్కు ధరించండి, భౌతిక దూరం పాటించండి.

ప్రచురణకర్త : శ్రీరామా ఆఫ్‌సెట్ ప్రింటర్స్, సూర్యాపేట.

# ముక్త్యాల బ్రాంచి కెనాల్ పనులపై మంత్రి సమీక్ష





**– సెప్టెంబర్ నాటికి పూర్తి చేసి నీరందిస్తాం: ఉత్తమ్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద నిర్మాణంలో ఉన్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచి కెనాల్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. రూ.1642 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్న ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 45 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే మూడు మండలాల్లోని 23 గ్రామాలకు తాగునీరు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. మట్టపల్లి మండలంలో 9 గ్రామాలు, చింతలపాలెం మండలంలో 5 గ్రామాలు, మేళ్లచెరువు మండలంలో 9 గ్రామాలు లబ్ధి పొందనున్నాయని వివరించారు.16 మెగావాట్ల సామర్థ్యంతో నాలుగు పంపుసెట్ల ద్వారా 160 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తి పంపించనున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు కోసం 198 ఎకరాల భూసేకరణ చేపట్టి రైతులకు రూ.53 కోట్లు పరిహారం చెల్లించినట్లు వెల్లడించారు. వచ్చే సెప్టెంబర్ నాటికి పనులు పూర్తి చేసి సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో నీటిపారుదల ఎస్‌సీ నాగభూషణం, కాంట్రాక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చెన్నగాని బాలకృష్ణ గౌడ్



**హుజూర్నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా హుజూర్‌నగర్‌కు చెందిన చెన్నగాని బాలకృష్ణ గౌడ్‌ను నియమించారు. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సంక్షేమం, అభ్యున్నతికై కట్టుబడి పనిచేయాలని సూచించారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నూతన రాష్ట్ర కార్యదర్శి చెన్నగాని బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం బలోపేతం, బీసీల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల శ్రీనివాస ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, గొడుగు మహేష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ మనిషి......



అవలక్షణాలను వదులుకో
ఉన్నత స్థాయికి చేరుకో
ప్రతి వ్యక్తి తన జీవితంలో
ఉన్నత స్థాయికి ఎదగడానికి
ఆరాటపడుతాడు నిత్యం
పోరాటం చేస్తాడు

వ్యక్తి తనలో ఉన్న
అవలక్షణాలను
వదులుకోవాలి
ఆశావ హృదృక్పథాన్ని
పెంచుకోవాలి

అహంకారం మనప్రగతిని
అభివృద్ధిని అడ్డుకుంటుంది
భయం మన ఊహలను
తుంచేస్తుంది

కోపం ఒక నిప్పు కణిక లాంటిది
ఇతరులను కాల్చక ముందే
నిన్ను ధహిస్తుంది

ఈర్ష ప్రశాంతతను
పోగొట్టుతుంది
సందేహం ఆత్మ విశ్వాసాన్ని
చంపుతుంది

సోమరితనం ఆశయాన్ని
అటకెక్కిస్తుంది
పోలికత్వం ప్రతిభను
అడ్డుకుంటుంది

అసూయను వదులుకో
ప్రశాంతతను చేరుకో
కోపాన్ని అదుపుచేయి
బంధాలను బలోపేతం చేయి
అహాన్ని పక్కన బెట్టు
గౌరవాన్ని నిలబెట్టుకో

ఓటమి ఎదురైతే ఆది
ముగింపు కాదు
గెలుపువైపు వేసే మరో అడుగు
లోకం నిన్ను విమర్శించిన
లక్ష్యసాధనలో వెనకడుగు
వేయకు
నీనమ్మకమే నిన్ను ఉన్నత
స్థాయికి చేరుస్తుంది

శ్రమను ఆయుధంగా మార్చుకో
ప్రగతి పురోగతి వైపు సాగిపో
సంకల్ప బలం కార్యశీలత
పట్టుదల సానుకూల దృక్పథం
నిన్ను ఉన్నత స్థాయికి
చేర్చుతాయి

ధైర్యం సహనం సమన్వయం
నీ లక్ష్యసాధనకు సాధనాలు
కావాలి
మంచి మనిషిగా ఎదగాలంటే
మనసులోని మురికిని
కడగాలి

మమత మానవీయత
పరివ్యాప్తికి పాటుపడాలి
అవగాహన చైతన్యమే
నవ జీవన శైలి కావాలి

పరోపకారం ప్రగతి శీలత
పునాదులపై మానవాభివృద్ధికి
బాటవేయాలి

అసూయను విడనాడాలి
ఆనందాన్ని పెంచాలి
అందరికి పంచాలి

పరులపై నిందలు వేయడం
మాని నిన్ను నీవు తీర్చిదిద్దుకో
పరనింద వద్దు స్వయం ప్రేరణే
హద్దు కావాలి

ఓ మనిషి అభివృద్ధికి అడ్డుగా
నిలిచే అవలక్షణాలు వదులుకో
ఉన్నత స్థాయికి చేరుకో

**నేదునూరి కనకయ్య**
**ఫ్రీలాన్స్ రచయిత**
**కాలమిస్ట్**
**కరీంనగర్**
**9440245771**

# ఉపాధి హామీ పనుల మీద కేంద్ర బృందానికి పవర్ పాయింట్...









**సూర్యాపేట, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** జిల్లాలో జరిగిన ఉపాధి హామీ పనుల మీద కేంద్ర బృందంనకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్,

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం విబి -- జి రామ్ జీ గా మారుస్తున్న తరుణంలో ఎంఓఆర్డి (కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ) కేంద్ర బృందం సభ్యులు సంజయ్ కుమార్ నేతృత్వంలో గురువారం నుండి శనివారం వరకు సూర్యాపేట జిల్లాలో పర్యటన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో సమావేశ మయ్యారు. ఇట్టి సమావేశంలో సూర్యాపేట జిల్లాలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృంద సభ్యులకు వివరించారు. అనంతరం ఈజీఎస్ పథకాల పనులపై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శనను కేంద్ర బృందం, కలెక్టర్ తిలకించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిప్యూటీ సీఈవో శిరీష, కేంద్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

**– ఒకరికి జైలు శిక్ష -- ఐదుగురికి రూ.10 వేల జరిమానా**

**కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్యసేన) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆరుగురు పట్టుబడ్డారు. వారిని గురువారం కోర్టులో హాజరుపరచగా కోదాడ ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి సి హెచ్. సత్యనారాయణ విచారణ జరిపి ఒకరికి ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా విధించారు. మిగిలిన ఐదుగురికి కలిపి రూ. 10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై చలానాలు విధించడం మాత్రమే కాకుండా కోర్టులో హాజరుపరుస్తామని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.





# కోదాడలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం.....





**– రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం**

**కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్యసేన) :** పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పట్టణ బస్టాండ్ ఆవరణలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలే ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలువురు వాహనదారులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మండలంలో పలు బీటీ రోడ్ల ప్రారంభోత్సవం

**– రూ.961.50 లక్షల పనులకు శ్రీకారం**

**హుజూర్నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం నేరేడుచర్ల మండలంలో పలు బీటీ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు.

మొత్తం రూ. 961.50 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేశారు. గంటవారి గూడెం మీదుగా నేరేడుచెర్ల--దాచారం పీఆర్ రోడ్డునుంచి చిల్లేపల్లి--సోమారం ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు రూ. 364 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. అలాగే అన్నపూర్ణ రైస్‌మిల్ ప్రాంతం నుంచి ఎంఎల్‌జి--హెచ్‌ఎన్‌ఆర్ రోడ్డు (14వ కి.మీ) నుంచి నేరేడుచెర్ల--జహ్నాఫడ్ ఆర్‌అండ్‌బీ రోడ్డువరకు రూ. 107.50 లక్షలతో నిర్మించిన రహదారిని ప్రారంభించారు. నేరేడుచర్ల నుంచి కోదండ రామాపురం శ్మశానవాటిక మీదుగా ఆర్‌అండ్‌బీ రోడ్డువరకు రూ. 210 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డును ప్రారంభించారు.

అదేవిధంగా పాత నేరేడుచెర్ల నుంచి బట్టువానికుంట మీదుగా చింతకుంట గ్రామం వరకు రూ. 280 లక్షల ఎస్టీ నిధులతో నిర్మించిన బీటీ రహదారిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాల మెరుగుదలతో రవాణా సౌలభ్యం పెరుగుతుందని, ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణం చేయవద్దు

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** ప్రయాణికులు పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణం చేయవద్దని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సూర్యాపేట పట్టణ ఎస్సై మహేందరనాథ్ తెలిపారు. గురువారం అరైవ్‌బిఅలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పట్టణ ఎస్ఐలు సాయిరాం ,మహేందర్ నాయక్ లు మాట్లాడారు. ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడమే పోలీస్ శాఖ లక్ష్యమని ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కకూడదని కోరారు.





# ముందస్తు జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ

**– అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ఎస్సై నరేష్ సూచనలు**

**గరిడేపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** రోడ్డు నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని గరిడేపల్లి ఎస్సై నరేష్ తెలిపారు. గురువారం 'అరైవ్ అలైవ్--రోడ్డు భద్రత' కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వేగం, మద్యం మత్తులో వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసుల సూచనలు:

అధిక వేగంతో వాహనాలు నడపరాదు. మద్యం సేవించి వాహనం నడపకూడదు.

తప్పుడు దారిలో ప్రయాణించరాదు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలి. వాహన పరిమితికి మించి ప్రయాణికులు, సరుకు రవాణా చేయరాదు. రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదు. ముందస్తు జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్సై నరేష్ తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో రెండో జాతీయ రహదారి



**ఖమ్మం, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మరో జాతీయ రహదారి మంజూరైంది. ఈ రహదారి అందుబాటులోకి వస్తే కొత్తగూడెం నుండి హైదరాబాద్‌కు ప్రయాణ దూరం 40 కిలోమీటర్లు తగ్గుతుంది. ఇల్లెందు, మహబూబాబాద్, తొర్రూరు మీదుగా గౌరెల్లి జంక్షన్ వరకు ఈ రహదారిని నిర్మించనున్నారు. ఇందుకోసం ఇల్లెందు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల్లోని సుమారు 4.85 హెక్టార్ల భూసేకరణకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం ఉన్న రెండు వరుసల రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు రవాణా రంగంలో ఒక గొప్ప శుభవార్త అందుతోంది. జిల్లా మీదుగా మరో సరికొత్త జాతీయ రహదారి రాబోతోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంతో అనుసంధానించే జాతీయ రహదారి 930పీ నిర్మాణ పనుల్లో ఇప్పుడు కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తూ కేంద్ర జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ తాజాగా గెజిట్ (3డీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది జిల్లా ప్రగతికి సరికొత్త బాటలు వేయనుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండా వెళ్లే రెండో జాతీయ రహదారిగా ఇది నిలవనుంది. ఇల్లెందు మరియు కొత్తగూడెం మధ్య ఉన్న మూడు మండలాల్లోని సుమారు 4.85 హెక్టార్ల భూమిని సేకరించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల, టేకులపల్లి మండలంలోని బేతంపూడి, గొల్లపల్లి మరియు లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ వంటి గ్రామాల్లో భూసేకరణ జరగనుంది. ఈ భూములకు సంబంధించి మార్కెట్ విలువ ప్రకారం రైతులకు త్వరలోనే నష్టపరిహారం చెల్లించనున్నారు. ప్రస్తుతం కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే ఖమ్మం లేదా సూర్యాపేట మీదుగా వెళ్లాల్సి వస్తోంది. కానీ ఈ కొత్త జాతీయ రహదారి 930పీ అందుబాటులోకి వస్తే.. ఇల్లెందు, మహబూబాబాద్, తొర్రూరు, వలిగొండ మీదుగా నేరుగా హైదరాబాద్‌లోని గౌరెల్లి జంక్షన్‌ను చేరుకోవచ్చు. దీనివల్ల దాదాపు 40 కిలోమీటర్ల దూరం తగ్గడంతో పాటు ప్రయాణ సమయం కూడా గణనీయంగా ఆదా అవుతుంది. ఈ రహదారి కేవలం ప్రయాణికులకే కాకుండా.. పారిశ్రామిక రవాణాకు వెన్నెముకగా మారుతుంది. జిల్లాలో ఉన్న మైనింగ్, యంత్రాల రవాణా సులభతరమవుతుంది. అలాగే, హైదరాబాద్ నుండి భద్రాచలం వెళ్లే భక్తులకు కూడా ఇది సులభమైన ప్రత్యామ్నాయ మార్గంగా నిలుస్తుంది. అత్యవసర వైద్య సేవల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన వారికి ఈ రోడ్డు ఒక వరప్రదాయినిలా మారనుంది. ప్రమాదాలను తగ్గించేలా ప్రస్తుతం ఉన్న రెండు వరుసల రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరిస్తుండటం విశేషం.

# ట్రాఫిక్ చక్ర బంధనం నుంచి బయటకు ఎలా?



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (సూర్య సేన) :** తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సైబర్ నేరాలను, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రస్తుతం, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టారు. ఆ దిశగా యువ ఐపిఎస్ అధికారులకు ఆ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు కొత్తగా రూపుదిద్దుకుంటున్న 'ఫ్యూచర్ సిటీ' పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ బదిలీల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. జిల్లాల్లో అదనపు ఎస్పీలుగా సమర్థవంతంగా పనిచేస్తున్న యువ అధికారులను ఎంపిక చేసి, వారికి నగరంలో ట్రాఫిక్ డిసిపిలుగా పోస్టింగులు ఇచ్చారు. ఈ బదిలీల్లో భాగంగా కొత్తగూడెం ఆపరేషన్స్ అదనపు ఎస్పీగా ఉన్న అవినాష్ కుమార్ ను హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి-1 (ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు) గానూ, ఉట్నూరు అదనపు ఎస్పీగా ఉన్న కాజల్ ను హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి-2 (గోల్కొండ, జూబ్లీహిల్స్ జోన్లు) గానూ నియమించారు. అదేవిధంగా జగిత్యాల అదనపు ఎస్పీ ఎస్. శేషాద్రిని రెడ్డిని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి-2 (కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు) బాధ్యతల్లోకి తీసుకురాగా, భువనగిరి అదనపు ఎస్పీ కనకాల రాహుల్ రెడ్డికి మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ డిసిపి-1 బాధ్యతలు అప్పగించారు. ములుగు జిల్లా ఆపరేషన్స్ అదనపు ఎస్పీగా పనిచేస్తున్న శివం ఉపాధ్యాయను ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ ట్రాఫిక్ డిసిపిగా నియమించడం విశేషం. రైల్వేస్ డిఐజి హోదాలో ఉన్న జి. చందనా దీప్తిని ఫ్యూచర్ సిటీ అడ్మిన్ మరియు ట్రాఫిక్ అదనపు సీపీగా నియమించగా, హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న బికె రాహుల్ హెగ్డేను అదే కమిషనరేట్ లో ట్రాఫిక్ డిసిపి-3 (చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లు) గాను, సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న జి. రంజన్ రతన్ కుమార్ ను అక్కడే ట్రాఫిక్ డిసిపి-1 (శేర్లింగంపల్లి జోన్) గాను ప్రభుత్వం బదిలీ చేసింది. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా వంటి అక్రమాలను అడ్డుకునేందుకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్‌లో డిఐజి గా అభిషేక్ మహంతిని నియమించారు.

# ఏసీ ప్రియులకు బ్యాడ్ న్యూస్15% వరకు పెరగనున్న ధరలు!



**ముంబై, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** ఈ ఏడాది వేసవి కాలం రాకముందే ఎండలు మండిపోతున్నాయి. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం గతంతో పోలిస్తే.. భారీగా ఎండల తీవ్రత ఉండనుంది. ఈ క్రమంలో ఎండ వేడి నుంచి రక్షించుకునేందుకు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఏసీ (ఎం)లు కొనుక్కోవాలనే ప్రణాళికల్లో ఉన్నారు. అలాంటి వారికి తాజా పరిణామాలు షాక్ ఇస్తున్నాయి. ఏసీల తయారీలో ఉపయోగించే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడం, రూపాయి విలువ పడిపోవడంతో ఏసీల ధరలను 5 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఎండీ ముకుందన్ మేనన్ చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఏసీల తయారీలో అత్యంత కీలకమైన రాగి ధర అంతర్జాతీయ మార్కెట్లో టన్నుకు 13 వేల డాలర్లకు చేరడం ఉత్పత్తి వ్యయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీనికి తోడు కొత్త ఎనర్జీ సేవింగ్ నిబంధనల వల్ల ఏసీల తయారీలో అదనపు మెటీరియల్ వాడాల్సి వస్తోందని, దీంతో ఒక యూనిట్ ధర గణనీయంగా పెరుగుతుందని వోల్టాస్ ఎండీ ముకుందన్ మేనన్ స్పష్టం చేశారు. ధరలు పెరిగినప్పటికీ, ఈ ఏడాది ఏసీల అమ్మకాలు మాత్రం 15 నుంచి 20 శాతం మేర పెరుగుతాయని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా మొదటిసారి ఏసీ కొనేవారి సంఖ్య పెరగడం, తీవ్రమైన ఎండల ప్రభావం వల్ల డిమాండ్ అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో 18 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉన్న వోల్టాస్, పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేలా తన ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచుకుంటోంది. రాబోయే రెండేళ్లలో విడిభాగాల దిగుమతులను తగ్గించి, భారత్‌లోనే 90 శాతం మేర తయారీ చేపట్టాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. అలాంటి వారికి తాజా పరిణామాలు షాక్ ఇస్తున్నాయి. ఏసీల తయారీలో ఉపయోగించే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడం, రూపాయి విలువ పడిపోవడంతో ఏసీల ధరలను 5 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఎండీ ముకుందన్ మేనన్ చెప్పుకొచ్చారు.

## టాటా సన్స్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ మూడవ టర్మ్‌పై నిర్ణయాన్ని వాయిదా వేసిన బోర్డు



**ముంబై, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** టాటా సన్స్ ఛైర్మన్‌గా నటరాజన్ చంద్రశేఖరన్‌ను మూడవసారి ఛైర్మన్‌గా కొనసాగించే నిర్ణయాన్ని టాటా సన్స్ బోర్డు మంగళవారం వాయిదా వేసింది. ఈ నిర్ణయంతో టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీలో నెలకొన్న విభేదాలను సూచిస్తుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. 2017లో టాటా సన్స్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం రెండో టర్మ్ పదవీకాలం 2027, ఫిబ్రవరిలో ముగియనుంది. ఆయన పదవీకాలాన్ని పొడిగించడంపై బోర్డు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని జాతీయ మీడియా తెలిపింది. అయితే, మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో ఈ అంశం గురించి చంద్రశేఖరన్ స్వయంగా వాయిదా వేయాలని కోరినట్టు తెలుస్తోంది. బోర్డు సమావేశంలో సభ్యులు ఆయన కొనసాగాలని మద్దతివ్వగా, టాటా ట్రస్ట్ ఛైర్మన్‌గా ఉన్న నోయల్ టాటా అభ్యంతరాలు తెలిపారు. కొత్త వ్యాపారాల విషయంలో చర్చించాల్సిన విషయాలు ఉన్నాయని, దీనికితోడు చంద్రశేఖరన్ పునర్నియామకంపై ఆయన సందేహాలు వ్యక్తం చేసినట్టు జాతీయ మీడియా నివేదికలు వెల్లడించాయి. ముఖ్యంగా టాటా సన్స్ లిస్టింగ్‌కి వెళ్లకపోవడం, రిస్క్ ఉన్న పెట్టుబడులకు సంస్థ దూరంగా ఉండటం, అప్పులు, ఎయిర్ఇండియా అప్పులను తగ్గించడం వంటి అంశాలను నోయల్ టాటా లేవనెత్తినట్టు సమాచారం. దీంతో కొందరు సభ్యులు ఓటింగ్ ప్రతిపాదన చేయగా, చంద్రశేఖరన్ ప్రస్తుతానికి ఈ అంశాన్ని వాయిదా వేయాలని కోరారు.

# కీర్తి సురేష్, ఆంటోని తట్టిల్ 'హౌస్ ఆఫ్ ఫన్'లో....



**ముంబై, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** నగరం నడిబొడ్డున పచ్చని ప్రకృతి ఒడిలో వ్యక్తిగత జ్ఞాపకాలు, వినూత్న కళాఖండాల కలయికతో నటి కీర్తి సురేష్ తన ఇంటిని ఒక అద్భుత ప్రపంచంగా తీర్చిదిద్దుకున్నారు. పదిహేనేళ్ళ ప్రేమ ప్రయాణానికి ప్రతీకగా నిలిచే ఈ 'హౌస్ ఆఫ్ ఫన్' విశేషాలు 'ఏషియన్ పెయింట్స్ – వేర్ ద హార్ట్ ఈజ్' సీజన్ 9, రెండో ఎపిసోడ్‌లో ఆమె మనతో పంచుకున్నారు. ఈ ఇంటికి వారు 'హౌస్ ఆఫ్ ఫన్' అని పేరు పెట్టుకున్నారు. అపార్ట్‌మెంట్ పై అంతస్తులో ఉన్న ఈ నివాసం నుంచి చుట్టూ ఉన్న ప్రకృతిని ఆస్వాదించవచ్చు. ధారాళంగా వచ్చే సూర్యరశ్మి, ప్రశాంతమైన వాతావరణం ఈ ఇంటి ప్రత్యేకత. 'కలిసి ఒక ఇల్లు నిర్మించుకోవడం అనేది ఒక అద్భుతమైన అనుభూతి. మాకు అన్నింటికంటే ముఖ్యమైనది సౌకర్యం' అని కీర్తి ఈ సందర్భంగా పేర్కొన్నారు. గోడపై నిలువుగా ఉన్న రెండు కాన్వాస్ పెయింటింగ్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. అందులో ఒకటి వారు ప్రేమించుకోవడం మొదలుపెట్టిన రోజు నాటి చంద్రుడి ఆకారం కాగా మరొకటి సరిగ్గా 15 ఏళ్ల తర్వాత వారి వివాహం జరిగిన రోజు నాటిది. తన పెళ్లి జ్ఞాపకాలను పంచుకునే క్రమంలో కీర్తి సహజంగానే మలయాళం, తెలుగు, తమిళ భాషల్లో మాట్లాడుతూ తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ఈ ఇల్లు కేవలం ఒక కట్టడంలా కాకుండా వారి 15 ఏళ్ల ప్రయాణానికి నిలువుటద్దంలా కనిపిస్తోంది. ఈ ఇంటి రూపకల్పనలో రంగులు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ప్రకాశవంతమైన డెకర్, ఫర్నిచర్, ఛాయాచిత్రాలు, పచ్చని రంగులు ఆ ప్రదేశానికి జీవం పోస్తుంటే నలుపు-తెలుపు ఫ్లోర్ టైల్స్ ఇంటికి సమతుల్యతను, ప్రశాంతతను అందిస్తాయి. కీర్తి సురేష్ జాతీయ అవార్డు గెలుచుకున్న సమయంలో 'మహానటి' సినిమా గురించి వచ్చిన వార్తాపత్రిక క్లిప్పింగ్‌లతో తయారు చేసిన ఒక ఫ్రేమ్డ్ ఆర్ట్‌వర్క్ ఇక్కడ ఉంది. ఇది ఆమె నటనా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. ఈ దంపతుల బెడ్‌రూమ్ సంప్రదాయ, ఆధునిక అభిరుచుల కలయికగా ఉంటుంది. కేరళ శైలి మంచం, ఒక సంప్రదాయ అనుభూతిని ఇస్తుంది. ఏషియన్ పెయింట్స్ నిలయ ఆర్క్ అందించిన లైట్ గ్రే టెక్చర్డ్ వాల్ గదిలో మృదువైన, వెచ్చని వాతావరణాన్ని సృష్టిస్తుంది. అతిథుల కోసం కేటాయించిన గదిలో ఏషియన్ పెయింట్స్ 'మూన్ లైట్' షేడ్ ఉపయోగించారు. కీర్తికి ఈ రంగు అంటే చాలా ఇష్టం, ఎందుకంటే ఇది డెకర్‌కు ప్రశాంతమైన పునాదిని ఇస్తుంది. వీరికి అతిథులకు ఆతిథ్యం ఇవ్వడం అంటే చాలా ఇష్టం. అందుకే తమ ఇల్లు ఎప్పుడూ సందడిగా, అందరికీ సాదర స్వాగతం పలికేలా ఉండాలని కోరుకుంటారు. జ్ఞాపకాలు, అర్థవంతమైన విశేషాలతో నిండిన తన ఇంటిని డిజైన్ చేసుకున్న అనుభవం గురించి కీర్తి మాట్లాడుతూ మాలాంటి యువ జంటలు ఇల్లు నిర్మించుకోవాలని అనుకుంటే, ప్రతి విషయంలోనూ వ్యక్తిగత ముద్ర ఉండేలా చూసుకోవాలన్నారు. ఇంట్లోని ప్రతి వస్తువు మీ గురించి, మీ ఇద్దరి ప్రయాణం గురించి చెప్పేలా ఉండాలని సూచించారు. చిన్న చిన్న విషయాల్లో కూడా శ్రద్ధ వహించడం వల్లే ఒక కట్టడం నిజమైన 'ఇల్లు'గా మారుతుందని పేర్కొన్నారు. రంగురంగుల డిజైన్లు, కళాఖండాలు, స్ఫూర్తినిచ్చే వాక్యాలు, మెరిలిన్ మన్రో మురల్ (గోడ చిత్రం), పచ్చని అందాలతో ఈ అపార్ట్‌మెంట్ వారి వ్యక్తిత్వానికి ప్రతిబింబంలా కనిపిస్తుంది. వీడియోలోనే కాకుండా వీరి ఇంటి విశేషాలను మరింత లోతుగా తెలుసుకోవడానికి 'ఏషియన్ పెయింట్స్ వేర్ ద హార్ట్ ఈజ్ లుక్‌బుక్' అందుబాటులో ఉంది. కీర్తి ఆంటోనీల 'కొచ్చి హోమ్' విశేషాలను ఈ క్రింది లింక్స్ ద్వారా చూడవచ్చు..


## అన్‌లిస్టెడ్ కంపెనీల జాబితాలో రిలయన్స్ రిటైల్ అగ్రస్థానం




**ముంబై, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** దేశీయ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కాకుండా ఉన్న కంపెనీల్లో రిలయన్స్ రిటైల్ సంస్థ భారీ ఆదాయంతో అగ్రస్థానం సొంతం చేసుకుంది. మంగళవారం జేఎమ్ ఫైనాన్షియల్, హురున్ ఇండియా విడుదల చేసిన అన్‌లిస్టెడ్ జెమ్స్-2026 జాబితాలో రిలయన్స్ రిటైల్ రూ. 2.7 లక్షల కోట్ల భారీ ఆదాయంతో దేశంలోనే అతిపెద్ద అన్‌లిస్టెడ్ కంపెనీగా అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాత రూ. 83,105 కోట్ల ఆదాయంతో ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ రెండో స్థానం దక్కించుకుంది. ఈ జాబితాలో దేశంలోని 100 పెద్ద అన్‌లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి, ఇవి ఒక్కొక్కటి కనీసం రూ. 1,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. జేఎమ్ ఫైనాన్షియల్, హురున్ ఇండియా నివేదిక ప్రకారం, రూ. 66,000 కోట్లతో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మూడో స్థానంలో ఉంది.


ఈ వంద కంపెనీలు సంయుక్తంగా 2025లో రూ. 8.9 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి. ఈ కంపెనీలన్నిటి విలువ రూ. 28.5 లక్షల కోట్లు. ఇవి దాదాపు 12 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. దేశంలో అన్‌లిస్టెడ్ కంపెనీలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, దేశ ఆర్థికవ్యవస్థలో బలమైన విభాగంగా మారాయని ఈ గణాంకాలు సూచిస్తున్నాయని, వీటిలో చాలావరకు భవిష్యత్తులో ఐపీఓలుగా వస్తాయని నివేదిక తెలిపింది. ఈ జాబితాలో కొన్ని కంపెనీలు చాలా వేగంగా అభివృద్ధి చెందాయి. టాటా ఎలక్ట్రానిక్స్ 3,173 శాతంతో రికార్డు స్థాయి వృద్ధి రేటును నమోదు చేయగా, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ 904 శాతం, జేఎస్‌డబ్ల్యూ వన్ ప్లాట్‌ఫామ్‌లు 522 శాతం వృద్ధి చూశాయి. ఈ వృద్ధి ఎలక్ట్రానిక్స్ తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, డిజిటల్ బీ2బీ ప్లాట్‌ఫామ్ వంటి రంగాలలో పెరుగుతున్న డిమాండ్‌ను చూపిస్తుందని నివేదిక పేర్కొంది.

## 'వాలెంటరీ ఎగ్జిట్ ప్రోగ్రామ్'ప్రకటించిన యూట్యూబ్




**ముంబై, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** టెక్ రంగంలో మరోసారి తొలగింపులు మొదలైన సంగతి తెలిసిందే. ఇటీవలే అమెజాన్ 14 వేల మందిని ఇంటికి సాగనంపుతూ నిర్ణయం తీసుకుంది. దీనికి ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగం పెరగడమే కారణం. ఇలాంటి సమయంలో ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ కీలక ప్రకటన చేసింది. అమెరికాలోని కొందరు ఉద్యోగులను 'వాలెంటరీ ఎగ్జిట్ ప్రోగ్రామ్' కింద ప్యాకేజీని ఇవ్వనున్నట్టు తెలిపింది. అయితే, ఏ ఉద్యోగినీ బలవంతంగా తొలగించాలనే ఆలోచన సంస్థకు లేదని, కంటెంట్ క్రియేషన్, యూజర్ ఎక్స్‌పీరియన్స్‌లో ఏఐ అవసరాన్ని గుర్తించి వాలెంటరీ ఎగ్జిట్ ప్రోగ్రామ్ రూపొందించినట్టు వివరించారు. ఏఐ వినియోగం పెరుగుతున్న కారణంగా సంస్థలో పెద్ద ఎత్తున మార్పులు చేయాలని యూట్యూబ్ భావిస్తున్నట్టు కంపెనీ సీఈఓ నీల్ మోహన్ అన్నారు. ఉద్యోగులకు పంపిన మెమోలో యూట్యూబ్ చీఫ్ నీల్ మోహన్..కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 'వాలెంటరీ ఎగ్జిట్ ప్రోగ్రామ్'ను వివిధ ప్రయోజనాల ప్యాకేజీతో అందిస్తామన్నారు. గూగుల్ లాగానే యూట్యూబ్ తదుపరి లక్ష్యం ఏఐ అని మోహన్ స్పష్టం చేశారు. ఆ క్రమంలో అభివృద్ధి చెందుతున్న రంగాలపై దృష్టి సారించి, పెట్టుబడులు పెట్టనున్నట్టు వెల్లడించారు. ఈ నిర్ణయంతో గత పదేళ్లలోనే తొలిసారి యూట్యూబ్ ప్రొడక్ట్ డివిజన్‌ను పునర్నిర్మిస్తామన్నారు. అందుకే ఈ నిర్ణయమని చెప్పారు. అయితే, ఏ ఉద్యోగినీ బలవంతంగా తొలగించాలనే ఆలోచన సంస్థకు లేదని, కంటెంట్ క్రియేషన్, యూజర్ ఎక్స్‌పీరియన్స్‌లో ఏఐ అవసరాన్ని గుర్తించి వాలెంటరీ ఎగ్జిట్ ప్రోగ్రామ్ రూపొందించినట్టు వివరించారు. యూట్యూబ్‌లోని అన్ని విభాగాలను ప్రభావితం చేసే సామర్థ్యం ఏఐకు ఉందని తెలుస్తోంది. దీన్ని అధిగమించేలా సంస్థ ప్రణాళికలు ఉండాలని నీల్ మోహన్ పేర్కొన్నారు.

## మహీంద్రా యూనివర్సిటీ 50కు పైగా విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల ఐరో, ఈథర్ 2026 ఉత్సవం



**ముంబై, ఫిబ్రవరి, 26 (సూర్యసేన ప్రతినిధి):** మహీంద్రా యూనివర్సిటీ తన వార్షిక క్రీడా, టెక్నో-సాంస్కృతిక ఉత్సవాలైన ఐరో, ఈథర్ తాజా సంచికలను విజయవంతంగా నిర్వహించింది. దేశవ్యాప్తంగా 50కు పైగా కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్న ఈ వారాంత వేడుకలు క్రీడాకారులు, కళాకారులు, సృజనశీలులను ఒకే వేదికపైకి తీసుకువచ్చాయి. సమగ్ర విద్యా విధానం నాయకత్వాభివృద్ధిపై విశ్వవిద్యాలయం కట్టుబాటును ఈ వేడుకలు మరింత బలపరిచాయి. ఐరో 2026 సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉత్సాహభరిత క్రీడా వేదికగా మారింది. 20కు పైగా క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించబడ్డాయి. ఖో-ఖో, పవర్‌లిఫ్టింగ్, పూల్ మరియు స్నూకర్, ఈత (ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్), టేబుల్ టెన్నిస్, టెన్నిస్, త్రోబాల్, వాలీబాల్, యోగా వంటి విభాగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ క్రీడా ఉత్సవంలో బిట్స్ పిలాని, ఐ ఐ టి మద్రాస్, ఐ ఐ టి హైదరాబాద్, వోక్సెన్ యూనివర్సిటీ, నల్సార్ లా యూనివర్సిటీ, అనురాగ్ యూనివర్సిటీ, సింబయోసిస్ హైదరాబాద్, ఓ.పి. జిందాల్ యూనివర్సిటీ తదితర విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. మహీంద్రా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ యాజులు మేదురి మాట్లాడుతూ, "మహీంద్రా యూనివర్సిటీ ఆత్మ అకాడెమిక్ కఠినతను సృజనాత్మకత, నాయకత్వం, బాధ్యతతో సమన్వయం చేయడంలో ఉంది. ఐరో ఈథర్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు. ఇవి యువతలో బాధ్యతాభావాన్ని పెంపొందించి, భారీ స్థాయి ఈవెంట్లను నిర్వహించే సామర్థ్యాన్ని, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి. టోర్నమెంట్ల నిర్వహణ, సాంస్కృతిక అనుభవాల రూపకల్పన, దేశవ్యాప్తంగా సహ విద్యార్థులతో పరస్పర చర్యల ద్వారా వారు నాయకత్వం, నిర్ణయాత్మకత, జట్టు భావనను ఆచరణలో నేర్చుకుంటారు. ఈ అనుభవాలు వారికి వృత్తి, సామాజిక రంగాల్లో విశ్వాసంతో ముందుకు సాగేందుకు దోహదపడతాయని యాజులు మేదురి అన్నారు. క్రీడా ఉత్సాహానికి తోడుగా ఈథర్ 2026 సాంస్కృతిక వేదికగా ఆకట్టుకుంది. విద్యార్థులు మరియు విశ్వవిద్యాలయ నాయకత్వం సంయుక్తంగా రూపకల్పన చేసిన ఈ వేడుకలో సాహిత్య పోటీలు, వాదోపవాదాలు, క్విజ్‌లు, సినిమా మరాథాన్‌లు, ఇంటరాక్టివ్ అడ్వెంచర్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# ఏడాదంతా.. నయనతార సినిమాలే!



తనకు వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారం, నెగెటివిటీ, ట్రోల్స్, విమర్శలు వంటివాటికి అతీతంగా స్టార్ హీరోయిన్ నయనతార రాణిస్తోంది. తనకు వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారం, నెగెటివిటీ, ట్రోల్స్, విమర్శలు వంటివాటికి అతీతంగా స్టార్ హీరోయిన్ నయనతార రాణిస్తోంది.. తాను నటించే చిత్రాల ప్రచార కార్యక్రమాలకు దూరంగా ఉంటానని నిర్మొహమాటంగా చెబుతున్నప్పటికీ దర్శక నిర్మాతలు మాత్రం ఆమెతో సినిమాలు తీసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం ఆమె 'మూక్కుత్తి అమ్మన్-2', 'మన్నాంగట్టి' పలు మూవీల్లో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాలు త్వరలోనే విడుదలకాను న్నాయి.ఇవికాకుండా, మరికొన్ని తమిళ, తెలుగు, మలయాళ చిత్రాల్లో బిజీగా ఉన్నారు. అలాగే, పాన్ వరల్డ్ మూవీగా రూపొందే 'టాక్సిక్' చిత్రంలోనూ నయనతార నటిస్తుండగా మార్చిలో విడుదల అవుతోంది. నిజానికి నయనతార నటించి విజయం సాధించిన చివరి చిత్రం 'బిగిల్' 2019లో విడుదలైంది. ఆ తర్వాత ఆమె నటించిన ఒక్క తమిళ చిత్రం కూడా పెద్దగా ఆకట్టుకో లేకపోయింది.అయినప్పటికీ కోలీవుడ్‌లో వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటూ స్టార్ హీరోయిన్‌గా రాణిస్తున్నారు. కాగా సంక్రాంతికి తెలుగులో విడుదలైన మన శంకరవర ప్రసాద్ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో నయనతార టాలీవుడ్‌లో ఈ ఏడాది ప్రారంభంలోనే పెద్ద హిట్ అందుకున్నారు. కాగా ఈ ఏడాది నయన తార నటించిన అర డజన్ చిత్రాలు విడుదల కానున్నాయి.

# తెలుగులోనూ.. వస్తున్న అర్జున్ దాస్ 'కాన్ సిటీ'



విలక్షణ నటుడు అర్జున్‌దాస్, అన్నాబెన్ జంటగా రూపొందే చిత్రానికి 'కాన్ సిటీ' అనే టైటిల్ ఖరారు చేశారు. పూర్తి వినోదాత్మక చిత్రంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో యోగిబాబు, వడివుక్కరసి, బాల నటుడు అఖిలన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

పవర్ హౌస్ పతాకంపై నిర్మితమవుతున్న ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ను తాజాగా రిలీజ్ చేశారు. తమిళంతో పాటు తెలుగు భాషలోను విడుదల కానుంది. ఇటీవల రిలీజ్ చేసిన పోస్టర్ చూస్తే మధ్యతరగతి కుటుంబం భావోద్వేగాల నేపథ్యంలో సినిమా ఉ ఒడనున్నట్లు అర్థమవుతోంది. ఆఫీస్ బ్యాగ్ తగిలించుకుని అర్జున్ దాస్ ఉంటే ఆయన చుట్టూ హ్యాండ్ బ్యాగ్‌తో అన్నాబెన్, సూట్‌కేసుతో యోగిబాబు, ట్రోఫీతో వీల్‌చైర్‌లో అఖిలన్‌తో వడివుక్కరసి ఉండేలా ఈ లుక్‌ను డిజైన్ చేశారు. చెన్నై, మంగుళూరు, ముంబై నగరాల్లో 80 శాతం మేరకు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి తమిళం, తెలుగు భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేలా మేకర్స్ ప్లాన్ చేశారు. ఇదిలాఉంటే.. ఓజీ సినిమాతో అర్జున్ దాస్‌కు తెలుగు నాట అమంచి గుర్తింపు ఉండగా కల్కి సినిమాతో అన్నాబెన్ సైతం తెలుగు వారికి దగ్గరవడం విశేషం. చూడాలి మరి ఈ సినిమా ఏ మేరకు ప్రేక్షకులను అలరిస్తుందో.

# మారుతి తదుపరి ప్రాజెక్ట్‌పై ఊహాగానాలు






టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మారుతి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారారు, ప్రభాస్‌తో చేసిన ప్రతిష్టాత్మక చిత్రం 'రాజా సాబ్' అనంతరం ఆయన తదుపరి ప్రాజెక్టుల గురించి సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు షికారు చేస్తున్నాయి.

అయితే, ఈ వార్తలపై తాజాగా ఒక స్పష్టత వచ్చింది, నిజానికి గత కొన్ని రోజులుగా మారుతి ఒక మెగా హీరోతో సినిమా చేయబోతున్నారని, స్క్రిప్ట్ పనులు కూడా పూర్తయ్యాయని కొన్ని వెబ్‌సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. దీనికి తోడు కొన్ని నిర్మాణ సంస్థల పేర్లు, నిర్మాతల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి, ఈ ప్రచారం కాస్తా వైరల్ కావడంతో అభిమానుల్లో అయోమయం నెలకొంది. తాజా సమాచారం ప్రకారం, మారుతి తదుపరి సినిమా గురించి ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వార్తలన్నీ కేవలం పుకార్లు మాత్రమే, అవి పూర్తిగా నిరాధారమైనవని, అందులో ఎటువంటి వాస్తవం లేదని ఆయన పీఆర్ టీమ్ ప్రకటించింది, కేవలం క్లిక్ బైట్స్ కోసం లేదా అంచనాల కోసం సృష్టించిన వార్తలుగా వీటిని పరిగణించాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. మారుతి తన ప్రతి ప్రాజెక్టును చాలా ప్లాన్డ్‌గా అనౌన్స్ చేస్తుంటారు, ఒకవేళ తన తదుపరి సినిమా ఖరారైతే, ఆ వివరాలను ఆయన అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా, సంబంధిత నిర్మాణ సంస్థల అధికారిక ప్రకటనల ద్వారా వెల్లడిస్తారు అని పేర్కొన్నారు. అనధికారిక మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని షేర్ చేయడం వల్ల అనవసరమైన గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని మారుతి సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.

## చిరంజీవి-బాబీ కొల్లి కాంబోపై అంచనాలు..

# కృతి శెట్టి పాత్రపై తొలగిన అనుమానాలు







మెగాస్టార్ చిరంజీవి తాజాగా 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి వచ్చారు. ఈ సెన్సేషనల్ హిట్‌తో ఆయన మార్కెట్ మరింత బలపడగా, తదుపరి ప్రాజెక్టులపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకె క్కబోయే సినిమా ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.ఈ చిత్రానికి యువ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహించనున్న విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మాస్ యాక్షన్ ఎలిమెంట్స్‌ను ఎమోషనల్ డ్రామాతో మిళితం చేయడంలో బాబీకి ఉన్న అనుభవం కారణంగా, ఈ కాంబినేషన్‌పై ఇండస్ట్రీలో మంచి బజ్ ఏర్పడింది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇటీవల సోషల్ మీడియాలో కొన్ని ఆసక్తికర రూమర్స్ వైరల్ అయ్యాయి. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కృతి శెట్టి ఈ సినిమాలో చిరంజీవి కూతురు పాత్రలో నటించనుందన్న వార్తలు హల్‌చల్ చేశాయి. 'బేబమ్మ'గా గుర్తింపు తెచ్చుకున్న కృతి శెట్టిని మెగాస్టార్ సినిమాలో కీలక పాత్రలో చూడబోతున్నామని అభిమానులు భావించారు. కానీ తాజాగా ఈ రూమర్స్‌పై ఫుల్ క్లారిటీ వచ్చేసింది. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టమైంది. కృతి శెట్టి ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని, ఆమె చిరంజీవి కూతురి పాత్రలో నటిస్తుందన్న ప్రచారం కేవలం గాసిప్ మాత్రమేనని తెలు స్తోంది. ప్రస్తుతం హీరోయిన్ ఎంపికపై మేకర్స్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

ఇక సినిమాకి సంబంధించి ఇతర వివరాలు చూస్తే, బాబీ కొల్లి ఈ చిత్రాన్ని పూర్తిగా సాలిడ్ యాక్షన్ డ్రామాగా రూపొందించనున్నట్లు సమాచారం. చిరంజీవిని మాస్ అవతార్‌లో, అభిమానులు కోరుకుం టున్న వింటేజ్ మెగాస్టార్ ఎలివేషన్స్, యాక్షన్ సీక్వెన్సులు ఈ సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయట. ఈ చిత్రాన్ని కన్నడకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ కే వి ఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని సమాచారం. త్వరలోనే షూటింగ్ షెడ్యూల్, నటీనటుల వివరాలపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది.మొత్తంగా చూస్తే, చిరంజీవి-బాబీ కొల్లి కాంబినేషన్‌పై అంచనాలు రోజురోజుకు పెరుగుతుండగా, కృతి శెట్టి పేరుతో వచ్చిన రూమర్స్‌కు మాత్రం ఫుల్ స్టాప్ పడింది.

# రావిపూడి అనిల్ తో నవీన సినిమా ఫైట్







ఒక సినిమా తీసి సక్సెస్ ని సాధించాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని ఎందుకంటే ఆ సినిమా కథ ఏ జానర్ కి చెందిందిఆ సినిమాను ప్రేక్షకుడికి నచ్చేట్టుగా ఎలా చేయాలి అని దర్శకుడు అనునిత్యం మధనపడుతూ ఒక బెస్ట్ ప్రొడక్ట్ ఇవ్వడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తాడు. ఇక ఇలాంటి సందర్భంలోనే ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి లాంటి యంగ్ హీరో సైతం ఒక బెస్ట్ సినిమాను ప్రేక్షకులకు అందించడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాడు. ఈయన సినిమా సినిమాకిమధ్య చాలా ఎక్కువ గ్యాప్ తీసుకుంటాడు. తక్కువ సినిమా లు చేసిన కూడా ప్రేక్షకుడికి నచ్చే సినిమాలు చేయాలనే ఆయన ముందుకు సాగుతున్నాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ', 'జాతి రత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' లాంటి సినిమాలతో మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమ వుతున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇక ఇలాంటి క్రమంలోనే దసర పండుగను పురస్కరించుకొని అనగన గా ఒక రాజు సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ని చేపట్టారు. నవీన్ పోలిశెట్టి గోదారి గట్టున నడుచుకుంటూ వెళ్తుంటే కొంతమం ది ప్రేక్షకులు అతన్ని కలిసి ఏం బాబు ఇలా వెళ్తున్నావు నీ ఫేస్ బ్రై ట్‌గా వెలిగిపోతుంది అని అడగగా, మన సినిమా గురించి మీకు తెలుసు కదా అని నవీన్ పోలిశెట్టి అడుగుతాడు.

# పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే





టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరి సేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించ బోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిం ది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధిం చి మరో కథానాయిక పేరు వినిపిస్తుంది.ఈ మూవీలో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నా యి. అయితే రాధికా విజయ్‌కి జోడిగా నటిస్తుందా లేదా విలన్ పాత్రలో నటిస్తుందా తెలియాల్సి ఉంది. దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థా యిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రార ంభమవుతుందని సమాచారం. 12లో ధోని చిత్రంతో తమిళంలోకి అడుగుపెట్టిన రాధికా ఆప్టే ఆ తర్వాత కబాలి, బాలకృష్ణ లెజెండ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com